


# అక్షర కలం

epaper. aksharakalam. com

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 18 సంచిక : 376 | 23-03-2026 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00




# పంట మార్పిడే లాభదాయకం

వరి కాకుండా కమర్షియల్ పంటలు సాగు చేయండి

రైతులకు సీఎం పిలుపు

70 లక్షల రైతులకు నిధులు

ఇంకా 2700 కోట్లు త్వరలో: సీఎం హామీ

అకాల వర్షాల నష్టానికి 10 వేల సహాయం

వ్యవసాయంలో మార్పు తప్పనిసరి

రైతుల కోసం నెలకు అధిక ఖర్చు చేస్తున్నాం

రియల్ ఎస్టేట్ కంటే వ్యవసాయం ముఖ్యం

భూములను కాపాడండి

మహిళల పేరుతో సంక్షేమం

ఆర్థికంగా బలోపేతమే లక్ష్యం

యువత స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి

పరిశ్రమల అభివృద్ధితో ఉపాధి అవకాశాలు

అక్షర కలం , సిద్దిపేట, మార్చి 22:

పంట మార్పిడి ద్వారా రైతులు లాభదాయక వ్యవసాయం వైపు మళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వ్యవసాయంలో మార్పు అవసరమని స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి, వరి పంటకు పరిమితం కాకుండా కమర్షియల్ పంటలు, ఆయిల్ పామ్ సాగు పెంచాలని రైతులకు సూచించారు. అకాల వర్షాల నష్టానికి ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

వార్త 3లో





## ఖతార్‌లో కూలిపోయిన సైనిక హెలికాప్టర్... ఆరుగురి మృతి

ఖతార్‌లో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఆ దేశానికి చెందిన ఒక సైనిక హెలికాప్టర్ సముద్ర జలాల్లో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు సిబ్బంది మరణించగా, మరొకరు గల్లం తయ్యారు. గల్లంతైన వ్యక్తి కోసం అధికారులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడమే ప్రమాదానికి కారణమని ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

వార్త 2లో

# నేను ఇక కాంగ్రెస్‌లో ఉండలేను..

## జీవన్‌రెడ్డి సంచలన ప్రకటన

తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి అత్యంత సీనియర్, గౌరవప్రదమైన నాయకుడు. గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌కి వెన్నుముకగా ఉన్న ఆయన, ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనలో ఉన్నారనే వార్త రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. ఇటీవల జరిగిన పరిణామాలతో జీవన్ రెడ్డి పార్టీ హైకమాండ్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



వార్త 2లో

# ఇజ్రాయెల్ నగరాలపై ఇరాన్ క్షిపణి దాడులు..

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇజ్రాయెల్ నగరాలపై తాజాగా ఇరాన్ క్షిపణి దాడులకు పాల్పడింది. ఇజ్రాయెల్‌లోని డిమోనా, అరాద్ నగరాలపై ఇరాన్ క్షిపణి దాడులు చేసింది. డిమోనా నగరంలోని ఇజ్రాయెల్‌కు అత్యంత కీలకమైన అణు పరిశోధనా కేంద్రం ఉంది. ఈ అణు పరిశోధనా కేంద్రానికి సమీపంలోని భవనాలపై ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు పడ్డాయి ఇరాన్ దాడులతో ఈ అణు పరిశోధనా కేంద్రానికి నష్టం వాటిల్లలేదు.



వార్త 2లో




## టాటా క్యాపిటల్‌కు రూ.413 కోట్ల పన్ను డిమాండ్ నోటీసు

ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ టాటా క్యాపిటల్‌కు ఆదాయపు పన్ను శాఖ నుంచి భారీ డిమాండ్ నోటీసు అందింది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రీఅసెస్మెంట్ ప్రక్రియలో భాగంగా ముంబై పన్నుల శాఖ రూ.413.18 కోట్ల డిమాండ్‌తో ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ డిమాండ్‌లో గణన దోషాలు ఉన్నాయని, దీనిపై రెక్టిఫికేషన్ అప్పీల్ దాఖలు చేయనున్నట్లు టాటా క్యాపిటల్ స్పష్టం చేసింది.

వార్త 2లో



# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..

తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (గతంలో ఐటీఐలు) తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

వార్త 2లో



2

## విదేశీ జోక్యం వద్దు.. భారత్‌కు ఇరాన్ కీలక ప్రతిపాదన

పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక నౌకాయాన మార్గాలను సురక్షితంగా, తెరిచి ఉంచాల్సిన ఆవశ్యకతను ప్రధాని నరేంద్ర మోదీ నొక్కిచెప్పారు. శనివారం ఆయన ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ ప్రాంతంలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ఖండించారు.

## పేదల ఇళ్లు కూల్చితే చూస్తూ ఊరుకోం: రామచందర్ రావు

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. మూసీ ప్రక్షాళనకు బిజెపి వ్యతిరేకం కాదు అన్నారు. మూసీ పునర్జీవం – అంశంపై బిజెపి చర్చా కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి రామచందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మూసీ నదిపై బిజెపి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మూసీ ఒడ్డున ఓ బిల్డర్ పెద్ద ఎత్తున నిర్మాణాలు చేస్తున్నారని, అక్రమాలు తొలగించడంలో పేదవారికి అన్యాయం జరుగుతుందని రామచందర్ రావు విమర్శించారు. అలా అని పేదల ఇళ్లు కూల్చితే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. హామీల అమలుకే నిధులు లేవంటున్నారని, మరి మూసీకి ఎక్కడి నుండి వస్తామని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టుపై ప్రజలకు సరైన వివరణ ఇవ్వాలని రామచందర్ రావు సూచించారు.



# రైతు భరోసా నిధులు విడుదల..

తెలంగాణలో అన్నదాతలు ఎంతగానో ఎదురుచూస్తున్న రైతు భరోసా నిధులు ఎట్టకేలకు విడుదలయ్యాయి. సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆదివారం నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. తొలి విడతగా 70లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,600 కోట్లు విడుదల చేసినట్లు సిఎం తెలిపారు. ఒక ఎకరం వరకు రైతులందరికీ ఈ నిధులు జమ కానున్నాయి. అయితే, ఇవాళ ఆదివారం కావడంతో రేపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో మొత్తం రూ. 9 వేల కోట్లను జమ చేయనుంది.



# ఇజ్రాయెల్ నగరాలపై ఇరాన్ క్షిపణి దాడులు..

## 150 మందికి పైగా గాయాలు..

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇజ్రాయెల్ నగరాలపై తాజాగా ఇరాన్ క్షిపణి దాడులకు పాల్పడింది. ఇజ్రాయెల్‌లోని డిమోనా, అరాద్ నగరాలపై ఇరాన్ క్షిపణి దాడులు చేసింది. డిమోనా నగరంలోని ఇజ్రాయెల్‌కు అత్యంత కీలకమైన అణు పరిశోధనా కేంద్రం ఉంది. ఈ అణు పరిశోధనా కేంద్రానికి సమీపంలోని భవనాలపై ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు పడ్డాయి ఇరాన్ దాడులతో ఈ అణు పరిశోధనా కేంద్రానికి నష్టం వాటిల్లలేదు. అయితే పౌర నివాసాలపై క్షిపణులు పడడం వల్ల దాదాపు వంద మంది గాయపడినట్టు సమాచారం. డిమోనా అణు పరిశోధనా కేంద్రం నుంచి ఎలాంటి రేడియేషన్ లీకేజీ లేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ప్రకటించింది. మరోవైపు అరాద్ నగరంపై జరిగిన దాడిలో 88 మంది గాయపడినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. శనివారం నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగానే ఈ ఎటాక్స్ చేశామని ఇరాన్ ప్రకటించింది ).ఇరాన్ నుంచి వచ్చిన బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోవడంలో ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థలు విఫలమైనట్టు వార్తలు వస్తున్నాయి దీంతో డిమోనా, అరాద్ నగరాలపై క్షిపణులు పడ్డాయి. పెద్ద ఎత్తున మంటలు చెలరేగి, భవనాలు ధ్వంసమ య్యాయి. ఈ దాడుల్లో పలువురు మరణించి ఉండొచ్చని, భవనాల కింద చిక్కుకుపోయి ఉంటారని ఇజ్రాయెల్ మీడియా పేర్కొంది. అయితే మరణాలను ఇజ్రాయెల్ అధికారులు ధ్రువీకరించలేదు. ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రంగా ఖండించారు.

# ఖతార్‌లో కూలిపోయిన సైనిక హెలికాప్టర్... ఆరుగురి మృతి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఖతార్‌లో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఆ దేశానికి చెందిన ఒక సైనిక హెలికాప్టర్ సముద్ర జలాల్లో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు సిబ్బంది మరణించగా, మరొకరు గల్లంతయ్యారు. గల్లంతైన వ్యక్తి కోసం అధికారులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడమే ప్రమాదానికి కారణమని ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. "ఖతార్‌కు చెందిన హెలికాప్టర్ రొటీన్ డ్యూటీలో ఉండగా సాంకేతిక సమస్య కారణంగా దేశ జలాల్లో కూలిపోయింది" అని ఆ ప్రకటనలో పేర్కొంది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో మొత్తం ఏడుగురు సిబ్బంది ఉన్నారని ఖతార్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీరిలో ఆరుగురి మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన ఏడో వ్యక్తి కోసం కోస్ట్ గార్డ్, బోర్డర్ సెక్యూరిటీ, అంతర్గత భద్రతా దళాలకు (లెఖ్వియా) చెందిన ప్రత్యేక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఈ ఘటన జరగడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే, ఇది కేవలం సాంకేతిక లోపం వల్ల జరిగిన ప్రమాదమేనని, దీని వెనుక ఎలాంటి శత్రుచర్య లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రమాదానికి గురైన హెలికాప్టర్ రకం, అది కూలిపోయిన కచ్చితమైన ప్రదేశం వంటి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# టాటా క్యాపిటల్‌కు రూ.413 కోట్ల పన్ను డిమాండ్ నోటీసు

ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ టాటా క్యాపిటల్‌కు ఆదాయపు పన్ను శాఖ నుంచి భారీ డిమాండ్ నోటీసు అందింది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రీఅసెస్మెంట్ ప్రక్రియలో భాగంగా ముంబై పన్నుల శాఖ రూ.413.18 కోట్ల డిమాండ్‌తో ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ డిమాండ్‌లో గణన దోషాలు ఉన్నాయని, దీనిపై రెక్టిఫికేషన్ అప్పీల్ దాఖలు చేయనున్నట్లు టాటా క్యాపిటల్ స్పష్టం చేసింది. ఈ పరిణామం వల్ల సంస్థపై తక్షణమే ఎలాంటి ఆర్థిక ప్రభావం ఉండబోదని పేర్కొంది.ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 143(3) రెడ్ విత్ సెక్షన్ 147 కింద డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. 2026 మార్చి 20న ఈ ఆర్డర్ జారీ కాగా, మరుసటి రోజున దానిని డౌన్‌లోడ్ చేసుకున్నట్లు వివరించింది. ఈ డిమాండ్‌లో రూ.202.72 కోట్ల వడ్డీ కూడా కలిసి ఉంది. చెల్లించిన పన్నుల క్రెడిట్‌లో తేడాలు, కొన్ని ఇతర డిస్‌అలవెన్స్‌ల కారణంగా ఈ డిమాండ్ వచ్చినట్లు తెలుస్తోంది.ఈ రీఅసెస్మెంట్ వాస్తవానికి టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (టీసీఎఫ్ఎస్ఎల్)కు సంబంధించినది. ఈ సంస్థ 2023 ఏప్రిల్ 1 నుంచి టాటా క్యాపిటల్ లిమిటెడ్‌లో విలీనమైంది. టీసీఎఫ్ఎస్ఎల్ గతంలో టీడీఎస్, టీసీఎస్, అడ్వాన్స్ ట్యాక్స్ రూపంలో రూ.225.89 కోట్లు చెల్లించిందని, అయితే అసెసింగ్ అధికారి కేవలం రూ.16.36 కోట్లను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారని కంపెనీ తెలిపింది. దీనివల్ల రూ.209. 52 కోట్ల మేర షార్ట్ ట్యాక్స్ క్రెడిట్ ఏర్పడిందని, దానిపై పొరపాటున రూ.202.72 కోట్ల వడ్డీని కూడా లెక్కించారని టాటా క్యాపిటల్ పేర్కొంది. ఈ లెక్కలు పూర్తిగా తప్పు అని, అందువల్ల ఈ మొత్తం డిమాండ్ చట్టపరంగా నిలబడదని సంస్థ ధీమా వ్యక్తం చేసింది. ఈ ఉత్తర్వుల్లోని లోపాలను సరిదిద్దాలని కోరుతూ రెక్టిఫికేషన్ అప్పీల్ వేస్తామని, తమకు అనుకూలంగా ఫలితం వస్తుందన్న నమ్మకం ఉందని తెలిపింది. ఈ ఉత్తర్వుల వల్ల తమ ఆర్థిక కార్యకలాపాలపై గానీ, ఇతర వ్యాపారాలపై గానీ ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని కంపెనీ స్పష్టం చేసింది.

# డీగో గార్సియా దీవిపై మేం దాడి చేయలేదు.. మా క్షిపణి పరిధి 2 వేల కిలోమీటర్లే: ఇరాన్

అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, హిందూ మహాసముద్రంలోని అమెరికా-బ్రిటన్ సంయుక్త సైనిక స్థావరం డీగో గార్సియాపై క్షిపణి దాడికి ప్రయత్నించామన్న ఆరోపణలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని ఓ ఇరాన్ సీనియర్ అధికారి అల్ జజీరాకు స్పష్టం చేశారు. తమ క్షిపణుల పరిధి 2 వేల కిలోమీటర్లేనని ఉద్ఘాటించారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ సుమారు 4,000 కిలోమీటర్ల దూరంలోని డీగో గార్సియా లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. వాటిలో ఒకటి సాంకేతిక లోపంతో గాల్లోనే విఫలమవ్వగా, మరొకదాన్ని అమెరికా యుద్ధనౌక అడ్డుకున్నట్లు సమాచారం. ఈ దాడి వార్తలు నిజమైతే, ఇరాన్ క్షిపణి సామర్థ్యం అంచనాలను మించి పెరిగినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌లోకి భూతల దళాలను పంపేందుకు పెంటగాన్ సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, "నేను ఎక్కడికీ దళాలను పంపడం లేదు, ఒకవేళ పంపితే మీకు చెప్పను" అని తనదైన శైలిలో మాట్లాడారు.ఈ క్రమంలో, అమెరికా మధ్యప్రాచ్యానికి భారీగా సైనిక బలగాలను తరలిస్తోంది. కాలిఫోర్నియా నుంచి సుమారు 2,200 మంది మెరైన్లతో కూడిన మూడు యుద్ధనౌకలు ఇప్పటికే బయలుదేరాయి.

# నేను ఇక కాంగ్రెస్‌లో ఉండలేను..

## జీవన్‌రెడ్డి సంచలన ప్రకటన

**జగిత్యాల, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి (జీవవఝుఅ =వ౧౧౨) అత్యంత సీనియర్, గౌరవప్రదమైన నాయకుడు. గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌కి వెన్నుముకగా ఉన్న ఆయన, ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనలో ఉన్నారనే వార్త రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. ఇటీవల జరిగిన పరిణామాలతో జీవన్ రెడ్డి పార్టీ హైకమాండ్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'కాంగ్రెస్‌లో నాకు గౌరవం లేదు.. ఇక ఈ క్షోభను భరించలేను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి.

**జీవన్‌రెడ్డి ఏమన్నారంటే..**

ఈ నెల 25వ తేదీన తన రాజకీయ భవిష్యత్తు నిర్ణయం ఉంటుందని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నాలుగు దశాబ్దాలుగా తనతో నడిచిన కార్యకర్తలు, సన్నిహితులు సూచనలు ఇవ్వాలని అన్నారు. జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో 25న తన ముఖ్య నేతలతో సమావేశమై ఓ నిర్ణయం తీసుకుంటానని చెప్పుకొచ్చారు. పార్టీలో కొనసాగలేనని.. ఈ క్షోభ భరించలేనని అన్నారు. పార్టీలో తనకు గౌరవం లేదని తెలిపారు. తనకు అన్యాయం చేసిన వారిలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఒకరని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి వల్ల తన గౌరవానికి భంగం కలిగిందన్నారు. తనకు రేవంత్ అంటే గౌరవం ఉన్నా.. తన సమస్యకు పరిష్కారం ఆయన దగ్గర కూడా లేదని తెలిపారు. పదిమంది ఎమ్మెల్యేలను పార్టీ వ్యవహారాలకు దూరం పెట్టగలరా.. అని ప్రశ్నించారు. మేడిగడ్డను రిపేర్ చేసే బాధ్యత లేదా.. అని నిలదీశారు. రైతాంగం సాగునీటికి ఇబ్బంది పడుతోందని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

**జీవన్ రెడ్డి అసంతృప్తికి కారణాలివే..**



నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడినా, ప్రస్తుతం పార్టీలో తనకు దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఇతర పార్టీల నుంచి (ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి) ఎమ్మెల్యే సంజయ్, ఇతర నేతల చేరికలు, వారికి పార్టీలో ప్రాధాన్యం పెరగడం జీవన్ రెడ్డి అసంతృప్తికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

**ముఖ్య నేతల సమావేశం..**

తన రాజకీయ భవిష్యత్తును తేల్చుకోవడానికి ఈ నెల 25వ తేదీన జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో తన అనుచరులు, ముఖ్య నేతలతో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ రోజు కార్యకర్తల సూచనల మేరకు తన తదుపరి కార్యాచరణను ప్రకటిస్తానని స్పష్టం చేశారు.'నాలుగు దశాబ్దాలుగా నాతో నడిచిన కార్యకర్తలు, సన్నిహితులు సూచనలు ఇవ్వండి. మీ అభిప్రాయం మేరకే నా భవిష్యత్ నిర్ణయం ఉంటుంది' అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

**కాంగ్రెస్‌పై ప్రభావం..?**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జీవన్ రెడ్డి వంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేత పార్టీని వీడితే, అది కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బనేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సీనియర్లను కాపాడుకోలేకపోతున్నారనే విమర్శలు కాంగ్రెస్ హైకమాండ్‌పై వచ్చే అవకాశం ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

**ప్రత్యామ్నాయ దారి..**

ఆయన స్వతంత్రంగా ఉంటారా లేక మరేదైనా పార్టీలో చేరుతారా అన్నది ఉత్కంఠగా మారింది. ఒకవేళ ఆయన పార్టీ మారితే జగిత్యాల సమీకరణలు పూర్తిగా మారిపోనున్నాయని రాజకీయ విశ్లేషకులు చెప్పారు. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత అలిగితే పార్టీ అధిష్ఠానం (ముఖ్యమంత్రి లేదా టీపీసీసీ అధ్యక్షుడు) వెంటనే రంగంలోకి దిగి ఆయనను బుజ్జగించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. 25వ తేదీ లోపు ఆయనను శాంతింపజేస్తారా లేక ఆయన తన దారి తాను చూసుకుంటారా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# విదేశీ జోక్యం వద్దు.. భారత్‌కు ఇరాన్ కీలక ప్రతిపాదన

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక నౌకాయాన మార్గాలను సురక్షితంగా, తెరిచి ఉంచాల్సిన ఆవశ్యకతను ప్రధాని నరేంద్ర మోదీ నొక్కిచెప్పారు. శనివారం ఆయన ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ ప్రాంతంలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ఖండించారు. హర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో ప్రపంచ ఇంధన సరఫరా గొలుసుకు తీవ్ర అంతరాయం కలుగుతున్న తరుణంలో ఈ సంభాషణకు ప్రాధాన్యత ఏర్పడింది.పండుగ సీజన్ పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరత, శ్రేయస్సును తీసుకురావాలని ఆశిస్తున్నట్లు ఈద్, నౌరోజ్ శుభాకాంక్షలు తెలుపుతూ మోదీ అన్నారు. "ఈ ప్రాంతంలో కీలక మౌలిక సదుపాయాలపై దాడులను ఖండిస్తున్నాను. ఇవి ప్రాంతీయ సుస్థిరతకు ముప్పు కలిగించడమే కాకుండా ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తాయి. నౌకాయాన స్వేచ్ఛను కాపాడటం, షిప్పింగ్ మార్గాలను సురక్షితంగా ఉంచడం చాలా ముఖ్యం" అని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఇరాన్‌లోని భారత పౌరుల భద్రతకు ఆ దేశం అందిస్తున్న మద్దతును ప్రశంసించారు. గత పది రోజుల్లో మోదీ, పెజెష్కియాన్ మధ్య ఇది రెండో ఫోన్ సంభాషణ కావడం గమనార్హం. ఈ చర్చల సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఒక కీలక ప్రతిపాదన చేశారు. విదేశీ జోక్యం లేకుండా పశ్చిమాసియా దేశాలతో కూడిన ఒక ప్రాంతీయ భద్రతా ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ద్వారా శాంతి, సుస్థిరతలను సాధించవచ్చని ఆయన సూచించారు. ప్రస్తుతం బ్రిక్స్ కూటమికి అధ్యక్షత వహిస్తున్న భారత్, తన "స్వతంత్ర హోదా"ను ఉపయోగించి ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులను ఆపాలని కోరారు. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా నిరోధించేందుకే సైనిక చర్యలు తీసుకుంటున్నామన్న అమెరికా వాదనలను ఆయన తోసిపుచ్చారు. దివంగత సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అణ్వాయుధాలను తీవ్రంగా వ్యతిరేకించారని, వాటి తయారీకి వ్యతిరేకంగా మతపరమైన, పరిపాలనాపరమైన ఆదేశాలు జారీ చేశారని గుర్తుచేశారు.మరోవైపు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చితో మాట్లాడి పశ్చిమాసియా పరిణామాలపై చర్చించారు. హర్మూజ్ జలసంధి దిగ్బంధనంతో ప్రపంచ చమురు, ఎల్ఎన్‌జీలో దాదాపు 20 శాతం రవాణా నిలిచిపోవడంతో అంతర్జాతీయంగా ధరలు భారీగా పెరిగాయి. ఈ సంక్షోభాన్ని చల్లార్చేందుకు ప్రధాని మోదీ ఒమన్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా అధినేతలతోనూ చర్చలు జరుపుతున్నారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..

**మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్**

తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (గతంలో ఐటీఐలు) తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన అన్ని సంస్థలు ఒకే గొడుగు కిందకు రానున్నాయి.ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 113 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలు స్కిల్స్ వర్సిటీ కిందకు రానున్నాయి. దీని ఫలితంగా, ఇప్పటివరకు ఈ కాలేజీల సిలబస్, పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి (ఎస్‌బీటీఈటీ) రద్దు కానుంది. అదేవిధంగా, కార్మిక శాఖ పరిధిలోని 63 ప్రభుత్వ ఏటీసీలు, 219 ప్రైవేట్ ఐటీఐలు కూడా ఈ వర్సిటీ పరిధిలోకి చేరనున్నాయి. ఈ సమగ్ర మార్పుల్లో భాగంగా, ఇప్పటివరకు పరిశ్రమల శాఖ కింద ఉన్న స్కిల్స్ యూనివర్సిటీని ఇకపై ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.తెలంగాణ విద్యా కమిషన్ అందించిన 'విద్యా విధానం-2026' సిఫార్సులకు అనుగుణంగా ఈ ఏకీకృత వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు, ఇంటర్మీడియట్ స్థాయిలోని ఒకేషనల్ కోర్సులు, విదేశాల్లో ఉపాధి కల్పించే తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టీఓఎమ్‌సీఓఎమ్) కూడా ఈ నూతన వ్యవస్థలో భాగం కానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా సిలబస్ రూపకల్పనలో పరిశ్రమల అవసరాలకు ప్రాధాన్యత లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.గత ఏడాది ఆగస్టులో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య (ప్రరా) విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి దీనికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తుండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ వర్సిటీ కోసం, ఫ్యూచర్ సిటీలో 58 ఎకరాల్లో శాశ్వత ప్రాంగణాన్ని నిర్మిస్తున్నారు. ఈ అధికార బదిలీ, విలీన ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు ఏడాది సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మార్పులతో తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను సాధించేందుకు మార్గం సుగమం అవుతుంది.

# అధికార పీఠంపై 8,931 రోజులు...

## ప్రధాని మోదీకి అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు



**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత చరిత్రలోనే సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న నేతగా అరుదైన ఘనత అందుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దేశానికి 8,931 రోజుల పాటు సేవ చేసి చారిత్రక మైలురాయిని చేరుకోవడంపై చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు."గౌరవనీయులైన భారత ప్రధాని నరేంద్ర మోదీ గారికి నా హృదయపూర్వక అభినందనలు. భారతదేశ చరిత్రలోనే అత్యధిక కాలం పాటు ప్రభుత్వ అధినేతగా సేవలందించిన వ్యక్తిగా చారిత్రక మైలురాయిని చేరుకున్న సందర్భంగా ఈ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. దేశానికి 8,931 రోజుల పాటు సేవను పూర్తి చేసుకోవడం నిజంగా ఒక అద్భుతమైన విజయం.ఈ అసాధారణ ఘనత, మన దేశ ప్రగతి, శ్రేయస్సు పట్ల ఆయనకున్న అంకితభావానికి, దార్శనిక నాయకత్వానికి, అవిశ్రాంత నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. 2047 నాటికి 'వికసిత భారత్'ను నిర్మించాలన్న ఆయన దార్శనికత మనందరిలో స్ఫూర్తిని నింపుతూ, దేశాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపిస్తోంది.దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చే ఈ ప్రయాణంలో ఆయనకు మరింత శక్తి, మంచి ఆరోగ్యం, మరిన్ని విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అంటూ చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

# ట్రంప్ కుటుంబ క్రిప్టో సామ్రాజ్యం.. ఆరు నెలల్లోనే రూ. 6,700 కోట్ల లాభం!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుటుంబానికి చెందిన క్రిప్టోకరెన్సీ వ్యాపారం కేవలం ఆరు నెలల వ్యవధిలోనే కళ్లుచెదిరే లాభాలను ఆర్జించింది. దాదాపు 802 మిలియన్ డాలర్లు (సుమారు రూ.6,700 కోట్లు) ఆర్జించినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. విశేషమేమిటంటే, దశాబ్దాలుగా ట్రంప్ ఆర్గనైజేషన్‌కు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న రియల్ ఎస్టేట్, గోల్ఫ్ కోర్సుల ఆదాయాన్ని కూడా ఈ క్రిప్టో వ్యాపారం అధిగమించింది.ట్రంప్ కుటుంబానికి చెందిన 'వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్' అనే సంస్థ ఈ ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో 463 మిలియన్ డాలర్లు కంపెనీ టోకెన్ల విక్రయాల ద్వారా రాగా, 'మి=ఖఫీూ' పేరుతో ఉన్న ఒక మెమెకాయిన్ ద్వారా మరో 336 మిలియన్ డాలర్లు సమకూరాయి. ఈ టోకెన్ల అమ్మకాల ద్వారా వచ్చే నికర లాభంలో ట్రంప్ కుటుంబ సంస్థకు 75 శాతం వాటా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ భారీ లాభాల కన్నా ఈ సంస్థలో పెట్టుబడులు పెట్టిన వారి వివరాలు ఇప్పుడు తీవ్ర వివాదానికి, అనుమానాలకు దారితీస్తున్నాయి.ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) జాతీయ భద్రతా సలహాదారు షేక్ తహ్నూన్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌కు చెందిన ఒక సంస్థ ఇందులో 49 శాతం వాటాను 500 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడం సంచలనం సృష్టిస్తోంది.

# మధ్యప్రాచ్యంలో తగ్గని ఉద్రిక్తతలు

## అమెరికా ,ఇజ్రాయిల్‌లకు మద్దతు ఇస్తే దాడులు తప్పవు

## గల్ఫ్ దేశాలకు ఇరాన్ గట్టి హెచ్చరికలు

టెహ్రాన్,

మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరిన తరుణంలో, ఇరాన్ తన పొరుగు దేశాలకు కీలక విజ్ఞప్తి చేస్తూనే పరోక్ష హెచ్చరికలు జారీ చేసింది. తమపై దాడులు చేయడానికి అమెరికాకు, ఇజ్రాయెల్‌కు తమ భూభాగాలను లేదా సైనిక స్థావరాలను ఉపయోగించుకోనివ్వవద్దని పశ్చిమాసియా దేశాలను ఇరాన్ కోరింది. ప్రస్తుత సంక్షోభానికి ప్రాంతీయ దేశాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలే ముఖ్య కారణమని ఇరాన్ విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ స్థావరాల నుంచే తమపై దాడులు జరుగుతున్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాల ప్రకారం.. ఏ దేశం కూడా తన భూభాగాన్ని వేరొక దేశంపై దాడి చేయడానికి మూడవ పక్షానికి ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఇవ్వకూడదని ఇరాన్ గుర్తు చేసింది. అమెరికా దాడులకు సహకరించే లేదా సౌకర్యాలు కల్పించే దేశాలను కూడా దురాక్రమణలో భాగస్వాములుగానే పరిగణిస్తామని, అటువంటి స్థావరాలు తమకు 'లక్ష్యాలు' అవుతాయని ఇరాన్ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ హెచ్చరించారు. తమ సార్వభౌమాధికారంపై దాడులు జరిగితే, అంతర్జాతీయ చట్టాల ప్రకారం తమను తాము రక్షించుకునే హక్కు తమకు ఉందని ఇరాన్ స్పష్టం చేసింది. సౌదీ అరేబియా వంటి దేశాలు చేస్తున్న వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, ఈ ప్రాంతంలో అస్థిరతకు అమెరికా, జియోనిస్ట్ (ఇజ్రాయెల్) శక్తులే కారణమని ఇరాన్ విమర్శించింది.

# ఇరాన్ యుద్ధానికి ఉత్తమ ఔషధం అదే: డబ్ల్యూహెచ్‌ఓ చీఫ్



అక్షర కలం ,

మధ్యప్రాచ్యంలో యుద్ధం అత్యంత ప్రమాదకరమైన దశకు చేరుకుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్‌లోని నతాన్జ్ అణు కేంద్రం, ఇజ్రాయెల్‌లోని దిమోనా అణు సదుపాయం ఉన్న నగరంపై దాడులు జరిగినట్లు వచ్చిన నివేదికలతో పరిస్థితి మరింత తీవ్రంగా మారిందని ఆదివారం ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలపై అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) దర్యాప్తు చేస్తోందని టెడ్రోస్ తెలిపారు. ప్రస్తుతానికి రేడియేషన్ స్థాయిల్లో ఎలాంటి అసాధారణ పెరుగుదల నమోదు కాలేదని నివేదికలు చెబుతున్నా, అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం ప్రజారోగ్యానికి, పర్యావరణానికి పెను ముప్పు సృష్టిస్తుందని హెచ్చరించారు. అన్ని పక్షాలు అత్యంత సైనిక సంయమనం పాటించాలని, శాంతే ఉత్తమ ఔషధమని పిలుపునిచ్చారు. యుద్ధం శాంతిని తీసుకురాదని, రాబోయే తరాలకు ద్వేషించడానికి కొత్త కారణాలను మాత్రమే నేర్పుతుందని ఆయన వ్యాఖ్యానించారు. అణు ప్రమాదాలు సంభవిస్తే స్పందించేందుకు ఇప్పటికే 13 దేశాల్లో తమ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హార్మూజ్ జలసంధిని 48 గంటల్లోగా పూర్తిగా తెరవకపోతే, ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లను ధ్వంసం చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. అందులోనూ మొదట అతిపెద్ద ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకుంటామని తన సోషల్ మీడియా పోస్టులలో స్పష్టం చేశారు. ఇప్పటికే ఇరాన్ నౌకాదళం, వాయుసేనతో పాటు యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థలను నిర్వీర్యం చేశామని, తమ సైనిక లక్ష్యాలకు దగ్గరగా ఉన్నామని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, హార్మూజ్ జలసంధి తెరిచే ఉందని, కానీ శత్రుదేశాలకు మాత్రం ప్రవేశం లేదని ఇరాన్ కౌంటర్ ఇచ్చింది.

# అమెరికా ఆంక్షల ఫలితం... మరోసారి అంధకారంలోకి క్యూబా

అక్షరకలం

కరేబియన్ దేశం క్యూబా మరోసారి అంధకారంలోకి జారుకుంది. దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరా చేసే జాతీయ గ్రిడ్ (నేషనల్ ఎలక్ట్రిక్ పవర్ సిస్టమ్) శనివారం సాయంత్రం పూర్తిగా కుప్పకూలింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 6:32 గంటలకు ఈ వైఫల్యం సంభవించడంతో, దాదాపు కోటి మందికి పైగా ప్రజలు చీకట్లోనే గడపాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ వారంలో ఇలా జరగడం ఇది రెండోసారి కాగా, ఈ నెలలో ఇది మూడో అతిపెద్ద బ్లాక్‌అవుట్ కావడం అక్కడి సంక్షోభ తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ ఘటనపై క్యూబా ప్రభుత్వ విద్యుత్ సంస్థ యూనియన్ ఎలక్ట్రికా సోషల్ మీడియా ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది. జాతీయ గ్రిడ్ పూర్తిగా డిస్‌కనెక్ట్ అయిందని, పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపింది. కమాగ్వే ప్రావిన్స్‌లోని న్యూవిటాస్ థర్మోఎలక్ట్రిక్ ప్లాంట్‌లో జనరేటింగ్ యూనిట్ ఒకటి ఊహించని విధంగా విఫలమవడమే ఈ వైఫల్యానికి కారణమని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. ఈ నెల 4న, 16న కూడా ఇలాంటి వైఫల్యాలే దేశాన్ని గంటల తరబడి చీకట్లో ఉంచాయి. ఈ నిరంతర విద్యుత్ సంక్షోభం వెనుక అమెరికా ఆంక్షలు, ఇంధన కొరత ప్రధాన కారణాలుగా ఉన్నాయి. వెనెజువెలా నుంచి రాయితీ ధరలకు అందే చమురు సరఫరా నిలిచిపోవడం క్యూబాను తీవ్రంగా దెబ్బతీసింది. అమెరికా జోక్యంతో వెనెజువెలాలో ప్రభుత్వం మారడంతో ఈ సరఫరా ఆగిపోయింది. మరోవైపు, మెక్సికో కూడా చమురు ఎగుమతులను నిలిపివేసి, కేవలం మానవతా సాయానికే పరిమితమైంది. ఇతర దేశాలు క్యూబాకు చమురు అమ్మితే కఠిన చర్యలు తప్పవని అమెరికా హెచ్చరించడం, ఇరాన్‌తో యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం వంటివి ఈ సమస్యను మరింత జఠిలం చేశాయి. క్యూబా ప్రభుత్వం తమ ఆర్థిక ఇబ్బందులకు, విద్యుత్ వైఫల్యాలకు అమెరికా వాణిజ్య ఆంక్షలే కారణమని ఆరోపిస్తుండగా, అమెరికా మాత్రం క్యూబా అనుసరిస్తున్న సోవియట్ తరహా ఆర్థిక విధానాల వైఫల్యమే దీనికి కారణమని వాదిస్తోంది. వాస్తవానికి, దేశంలోని విద్యుత్ మౌలిక సదుపాయాలు చాలా వరకు పాతబడిపోయి, తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. తాజా బ్లాక్‌అవుట్‌తో రాజధాని హవానాతో సహా పలు నగరాల్లో ప్రజలు టార్చ్‌లైట్ల వెలుగులో రోడ్లపైకి రావడం కనిపించింది. ఆసుపత్రులు, తాగునీటి సరఫరా కేంద్రాలు వంటి అత్యవసర సేవలకు ముందుగా విద్యుత్ పునరుద్ధరించే పనులు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. అయితే, ఉత్పత్తి సామర్థ్యం చాలా తక్కువగా ఉండటంతో దేశవ్యాప్తంగా సాధారణ పరిస్థితులు నెలకొనడానికి ఇంకా సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఈ వరుస విద్యుత్ కోతలు క్యూబా ప్రజల దైనందిన జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

# పంట మార్పిడే లాభదాయకం: సీఎం రేవంత్ రెడ్డి

## వరి కాకుండా కమర్షియల్ పంటలు సాగు చేయండి: రైతులకు సీఎం పిలుపు

## 70 లక్షల రైతులకు నిధులు ఇంకా 2700 కోట్లు త్వరలో: సీఎం హామీ

## అకాల వర్షాల నష్టానికి

## 10 వేల సహాయం

## వ్యవసాయంలో మార్పు తప్పనిసరి

## రైతుల కోసం నెలకు అధిక ఖర్చు చేస్తున్నాం

## రియల్ ఎస్టేట్ కంటే వ్యవసాయం ముఖ్యం భూములను కాపాడండి

## మహిళల పేరుతో సంక్షేమం ఆర్థికంగా బలోపేతమే లక్ష్యం

## యువత స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి

## పరిశ్రమల అభివృద్ధితో ఉపాధి అవకాశాలు





అక్షర కలం , సిద్ధిపేట, మార్చి 22:

పంట మార్పిడి ద్వారా రైతులు లాభదాయక వ్యవసాయం వైపు మళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వ్యవసాయంలో మార్పు అవసరమని స్పష్టం చేసిన సీఎం రేవంత్ రెడ్డి, వరి పంటకు పరిమితం కాకుండా కమర్షియల్ పంటలు, ఆయిల్ పామ్ సాగు పెంచాలని రైతులకు సూచించారు. అకాల వర్షాల నష్టానికి ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్తృత పర్యటన చేపట్టి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, రైతు సంక్షేమంపై కీలక ప్రకటనలు చేశారు. రైతు భరోసా కింద వేల కోట్లు విడుదల చేస్తూ, పంట మార్పిడి, కమర్షియల్ పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా భారీ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నంగునూరు మండలం నర్మేటలో సుమారు 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన ఆయన, అదే ప్రాంగణంలో రిఫైనరీకి శంకుస్థాపన చేశారు. రైతు మహోత్సవంలో ఏర్పాటు చేసిన వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన స్టాళ్లను సందర్శించి రైతులతో ప్రత్యక్షంగా ముచ్చటించారు. సిద్దిపేట మున్సిపాలిటీలో నీటి సరఫరా మరియు భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడంతో పాటు, ఎన్సాన్‌పల్లి గ్రామంలో కొత్త జిల్లా జైలు, సమీకృత ఆయుష్ ఆసుపత్రి, సెంట్రల్ మెడిసిన్ స్టోర్‌ను ప్రారంభించారు. అలాగే గట్ల మల్యాలలో పిహెచ్‌సీ భవనం, సిద్దిపేట పట్టణంలోని యూపీహెచ్‌సీ భవనం ప్రారంభించి, గజ్వేల్ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో అదనపు భవనాలు, జగదేవ్‌పూర్‌లో సమీకృత మండల కార్యాలయ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో 3600 కోట్ల రూపాయలను రైతు భరోసా కింద జమ చేసినట్లు తెలిపారు. మరో 45 రోజుల్లో అదనంగా 2700 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తాము రైతుల కోసం నెలకు ఎక్కువ మొత్తాన్ని ఖర్చు చేస్తున్నామని పేర్కొంటూ, రైతుల కష్టాలను అర్థం చేసుకుని గిట్టుబాటు ధరలు, బోనస్‌ల ద్వారా ఆదుకుంటున్నామని తెలిపారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు 10 వేల రూపాయల సహాయం అందిస్తామని ప్రకటించారు. రైతులు కేవలం వరి పంటకే పరిమితం కాకుండా కూరగాయలు, కమర్షియల్ పంటలు మరియు ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే మూడు లక్షల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు విస్తరించినట్లు తెలిపారు. పంట భూములను రియల్ ఎస్టేట్ లేఅవుట్లుగా మార్చడం వల్ల భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాలని చెబుతున్నప్పటికీ, తెలంగాణ ఇప్పటికే 70 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయంలో మార్పు అవసరమని, పంట మార్పిడి ద్వారా రైతులు లాభసాటి దిశగా వెళ్లాలని సీఎం అన్నారు. రైతులకు అవసరమైన ప్రణాళికలు రూపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాలని సూచించారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, సంక్షేమ పథకాలను మహిళల పేరుతో అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణ పథకానికి భారీగా నిధులు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని అన్నారు. యువత సాంకేతిక నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలో సంస్కరణలు తీసుకొస్తూ నర్సరీ నుండి ఇంటర్ వరకు విద్యా విధానంలో మార్పులు చేయాలని యోచిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలలోనే మెరుగైన విద్య అందుతుందని, ప్రజలు వాటిపై నమ్మకం పెంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి ద్వారా భవిష్యత్ తరాలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, సిద్దిపేటలో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కూడా రైతులకు మేలు చేస్తుందని తెలిపారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి అంకాపూర్ తరహాలో మార్చాలని సంకల్పం వ్యక్తం చేశారు. యూరియా కొరతపై కూడా స్పందిస్తూ, అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం ఉండొచ్చని, అందుకు ముందస్తు చర్యలు అవసరమని అన్నారు. రాజకీయ విభేదాలు వేరు, ప్రజల అభివృద్ధి వేరు అని స్పష్టం చేసిన సీఎం, అన్ని నియోజకవర్గాలను సమానంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. గతంలో ఈ ప్రాంతానికి ఎంత నిధులు వచ్చాయో, ప్రస్తుతం తాము ఎంత ఖర్చు చేస్తున్నామో ప్రజలు గమనించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు మార్పును ఆలోచించాలని, తమ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, దామోదర రాజ నరసింహ, ఎంపీ రఘునందన్ రావు, ఆయిల్ ఫామ్ ఫెడరేషన్ చైర్మన్ జంగారెడ్డి రఘువీర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడా మాణిక్యాలకు 'సంసద్ ఖేల్ మహోత్సవ్' ఒక వరం

## గవర్నర్ శివప్రసాద్ శుక్లా

## భువనగిరిలో అట్టహాసంగా 'పిఎం. సంసద్ ఖేల్ మహోత్సవ్' ముగింపు వేడుకలు

## వికసిత్ భారత్ వైపు యువత అడుగులు

## యాదాద్రిలో గవర్నర్, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ సందడి





అక్షరకలం యాదాద్రిభువనగిరి

గ్రామీణ ప్రాంతాల్లోని ఆణిముత్యాల్లాంటి క్రీడాకారులను గుర్తించి 2036 లో జరిగే కామన్వెల్త్ క్రీడల్లో పాల్గొనేలా చేయడం కోసం కృషి చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పిఎం సంసద్ ఖేల్ మహోత్సవానికి తెలంగాణ లో అనూహ్య స్పందన వచ్చిందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రసాద్ శుక్లా అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పి ఎం సంసద్ ఖేల్ మహోత్సవ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పి ఎం సంసద్ ఖేల్ మహోత్సవ పార్లమెంటు కో- ఆర్డినేటర్ జి మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో 20 నుంచి 25 వేల మంది క్రీడాకారులు ఈ క్రీడల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారని ఆయన అన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, సమిష్టి కృషి, మానసిక వికాసానికి దోహదం చేస్తాయని ఆయన అన్నారు. ఖేల్ ఇండియా, ఫిట్ ఇండియా కోసం మనమంతా కృషి చేయాలని కోరారు. ప్రధాన మంత్రి దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టిన పి ఎం సంసద్ ఖేల్ మహోత్సవాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు, కేంద్ర ఓబీసీ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కలలుకన్న 2047- వికసిత్ భారత్ దిశగా వికసిత్ భువనగిరి కావాలని ఆకాంక్షించారు. దేశం లో అత్యధికంగా అరవై శాతం పైగా ఉన్న యువతీ యువకులకు దిశా, నిర్దేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు. లేకుంటే యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లకు బానిసలయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పార్లమెంటు లో స్పోర్ట్స్ స్ఫూర్తిని ప్రవేశపెట్టి , మణిపూర్ రాష్ట్రంలో స్పోర్ట్స్ యునివర్సిటీ నెలకొల్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన ప్రాచీన కళ అయిన యోగా ను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ కే దక్కుతుందని అన్నారు. ఈ సభలో కేంద్ర సహాయ మంత్రి బి ఎల్ వర్మ, మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్, వేముల అశోక్, గూడూరు నారాయణ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు,సంకినేని వెంకటేశ్వర్ రావు, భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, పి ఎం సంసద్ ఖేల్ మహోత్సవ భువనగిరి అసెంబ్లీ కో ఆర్డినేటర్ పడమటి జగన్మోహన్ రెడ్డి, నాయకులు చందుపట్ల వెంకటేశ్వరరావు, చందా మహేందర్ , రత్నపురం బలరాం, మేడి కోటేష్, వివిధ జిల్లాల అధ్యక్షులు, భాజాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# రుణ విముక్తి చర్యలను పట్టించుకోని బడ్జెట్

దాదాపు రెండున్నరేళ్లు కావస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏం గొప్ప పనులు చేశారంటే ఏమీ లేదు. ఉన్న అప్పులకు మిత్తీలు కట్టడం, కొత్తగా అప్పులు తేవడం తప్ప, తెలంగాణను రుణం నుంచి విముక్తి చేసే ఆలోచన ఒక్కటీ కానరాలేదు. కెసిఆర్‌ను మించి అప్పులు చేస్తూ పోతే మరో వంద ఏళ్లయినా అప్పులు తీరవు. దీనిపై ఆలోచన, ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రసంగాలు సాగుతున్నాయి. మేము ఎంచుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నాం. ఈ రెండేళ్లలోనే రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తీసుకురాగలిగాం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును, తిరిగి వారి అభ్యున్నతి కోసమే వెచ్చిస్తున్నాం ఆర్థిక మంత్రిగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గొప్పగా చెప్పుకున్నారు. కానీ డబ్బు ఆదా చేయడం, వృథా చేయకుండా ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎక్కడా ప్రస్తావించలేదు. ఎక్కడ వృథా అవుతుందో కూడా గుర్తించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. గ్రామాలను స్వయం సమృద్ధి దిశగా ప్రోత్సహించే ప్రయత్నం జరగడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలకు డబుల్ పెన్షన్లు, లక్షల్లో జీతాలు ఎందుకో చెప్పడం లేదు. కిలో రూపాయి బియ్యం వృథాను అరికట్టడం లేదు. పెన్షన్ల వృథాను గుర్తించడం లేదు. ఇవన్నీ కట్టడి చేస్తే కొంతయినా మిగులుబాటు ఉంటుంది. ఇకపోతే కేవలం సంక్షేమం తప్ప అభివృద్ధి జరగడం లేదు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా, వాటిని పట్టించుకోవడం లేదు. వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూల్చిన ఘనత వీరిది. వేల ఎకరాల దేవాదాయ భూములు అన్యాక్రాంతం అయి, దేవాలయాలు పాడుబడ్డా పట్టింపు లేదు. ఉత్సవాలు నిర్వహించుకోవడం తప్ప దేవాదాయశాఖ మంత్రికి ఏ భూమి ఎక్కడ ఉందో లేదో తెలియదు. రోడ్లు ఎలా ఉన్నాయో రోడ్లు భవనాల శాఖ మంత్రికి తెలియదు. ప్రభుత్వమంటే పంచి పెట్టడం కాదు. ఆదాయాన్ని ఆదా చేయాలి. అప్పులు లేకుండా చేయాలి. అలా కాకుండా సంక్షేమాల పేరుతో దుబారా చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోతోంది. తొమ్మిది సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యసేవలకు, జీవన భద్రతకు కట్టుబడి ఉన్నట్లు బడ్జెట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఇది కేవలం రేషన్ కార్డులు ఉన్నవారికే అని చెప్పకనే చెప్పారు. రేషన్ కార్డుల్లో బోగస్ ఎత్తివేస్తే అనేకమంది పేదలకు లబ్ది చేకూరుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని బడ్జెట్‌లో ప్రకటించారు. ఇది ఎవరికన్నది స్పష్టత లేదు. అన్ని కుటుంబాలకు వర్తిస్తుందా అన్నది చెప్పాలి. ఇకపోతే ఆసుపత్రులు కునారిల్లుతున్నాయి. వాటిని పటిష్టం చేయాల్సి ఉన్నా గత రెండేళ్లుగా ఎలాంటి ప్రయత్నం జరగలేదు. హాస్టళ్లునరక కూపాలుగా ఉన్నా వాటిని ఉద్ధరించలేదు. ఉన్న స్కూళ్లను సంస్కరించడం లేదు. కానీ కొత్తగా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లకు ఏకంగా రూ. 5 వేల కోట్లు కేటాయించింది. పేదలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారి జీవితాల్లో అక్షర వెలుగులు నింపాలన్న లక్ష్యం మంచిదే. కానీ ఉన్న స్కూళ్లను బాగుచేసి, అధ్యాపకులను భర్తీ చేస్తే మంచిది. ఇకపోతే మూసీ కాలుష్యం నుంచి రాజధానివాసులకు విముక్తి కల్పించాలనే సంకల్పం ఆహ్వానించదగ్గదే. గత బడ్జెట్ అంచనాలకన్నా అదనంగా పెంచిన రూ.43 వేల కోట్ల బడ్జెట్ ఆదాయ అంచనాలలో ఏ పద్దు కింద ఎంత పెరుగుతుందనేది రాష్ట్ర ప్రభుత్వం ఉజ్జాయింపుగా తెలిపింది. పన్నులద్వారా రూ.14 వేల కోట్లు, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లలో రూ.13 వేల కోట్లు, పన్నేతర ఆదాయం రూ.6,412 కోట్లు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా కింద రూ.3,710 కోట్లు, కొత్త రుణాలు రూ.5,325 కోట్లు అదనంగా వస్తాయని ప్రభుత్వం వివరించింది. ఈ అంచనాల ప్రకారమే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పెంచింది. కానీ ఆదాయం అదనంగా పెరుగుతుందని పెట్టుకున్న లక్ష్యాల్లో అన్నీ నెరవేరతాయా అనేది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు వచ్చే ఏడాది అదనంగా రూ.13 వేల కోట్లు పెరుగుతాయని తెలిపింది. కానీ గత కొన్నేళ్లుగా ఈ పద్దు కింద కేంద్రం నుంచి బడ్జెట్‌లో పెట్టుకున్న అంచనా ప్రకారం నిధులు రాలేదు. కేంద్ర గ్రాంట్లుగా రూ.22,782.50 కోట్లు వస్తాయని గత బడ్జెట్‌లో అంచనా వేస్తే రూ.11,161 కోట్లే వచ్చినట్లు సవరణ పద్దు వివరించింది. రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న మొత్తం ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు, పాత బాకీలపై వడ్డీలు, అసలు సొమ్ము కిస్తీల చెల్లింపులు, రెవెన్యూ




shutterstock.com · 1968091108

ఖర్చులతో పోతున్నందున సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా తీసుకునే రుణాలే కీలకంగా మారనున్నాయి. ప్రస్తుత ఏడాదిలో బహిరంగ మార్కెట్ నుంచి రూ.64,539 కోట్ల కొత్త రుణాలు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నా రూ.67,539 కోట్లను సేకరించారు. ఇక వచ్చే ఏడాదికి బహిరంగ మార్కెట్ నుంచి రూ.73,383 కోట్లు, ఇతర మార్గాల్లో మరికొన్నికలిపి మొత్తం రూ.82,870 కోట్ల కొత్త రుణాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలతో ఆర్థిక అస్థిరత నెలకొన్న తరుణంలో అందుకు అనుగుణంగా కూడా ఆలోచన చేయకపోవడం గమనార్హం. ఎప్పటికైనా ఉచిత పథకాలు తగ్గించుకోవడం, ఖర్చులు తగ్గించుకోవడం చేయనంత వరకు బడ్జెట్ కేటాయింపులు ఘనంగానే ఉంటాయి. ఆయరణలో దెబంతింటాయి.

# భూసార పరీక్షలతో అధిక దిగుబడి

## మట్టి స్వభావం తెలుసుకునేందుకు మంచి అవకాశం ఇతర పంటల సాగుకు సమాయత్తమవుతున్న రైతులు వ్యవసాయశాఖ డివిజన్ అధికారి సత్యనారాయణ

రాష్ట్రంలో రైతులు వరికి బదులుగా ఇతర పంటలపై దృష్టి సారించాలని ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు, ప్రచారం చేస్తున్నది. ముఖ్యంగా రైతులు ఆరుతడి పంటలైన కూరగాయలు, పప్పుదినుసులు సాగుచేయాలని ప్రభుత్వం తెలియజేస్తున్నందున ప్రతిరైతు తమ వ్యవసాయ పొలాల్లో అనుకూలంగా పండేపంటల వివరాలు తెలుసుకునేందుకు రైతులు తమ వ్యవసాయ పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకుని అనుకూలమైన పంటలను సాగుచేసుకున్నట్లయితే అధిక దిగుబడులు సాధించుకునేందుకు అవకాశముందని ప్రతిరైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకుంటే ఎంతో మేలని వ్యవసాయ నిపుణులు అంటున్నారు.రైతు తన పొలంలో అధిక దిగుబడి పొందాలన్నా రసాయన ఎరువుల వాడకం తగ్గించాలన్నా ముందుగా భూసార పరీక్షలు చేయించాలి. మట్టి స్వభావం తెలుసుకోవాలన్నా భూమిలో ఎలాంటి పంటలు పండించుకోవాలన్నా ఏయే ఎరువులు ఎంత మోతాదులో వాడాలో తెలుసుకోవాలన్నా పరీక్ష ఫలితాలకు అనుగుణంగా వాడితే రైతుకు పెట్టుబడి తగ్గడమే కాకుండా ఆశించిన దిగుబడులు వచ్చే అవకాశముంది.ప్రస్తుతం పంటల సాగుకోసం తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించేందుకు మట్టి నమూనా సేకరిస్తున్నారు. భూసార పరీక్ష వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తున్నారు. యాసంగి పంటల సాగు ప్రారంభంకానున్న నేపథ్యంలో భూసార పరీక్షలకు తరుణమిదేనని అధికారులు పేర్కొంటున్నారు. పంటలు సాగుచేసుకునే ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు.

### మట్టి నమూనా సేకరించే విధానం..

రైతు తన పొలంలో ఒక ఎకరంలో కనీసం ఆరు నుంచి ఎనిమిది చోట్ల ఆంగ్ల అక్షరం వీ(%ు%)ఆకారంలో ఆరు నుంచి ఎనిమిది అంగుళాల లోతు వరకు అంచు మట్టిని తీయాలి. సేకరించిన నమూనాలను బాగా కలిపి శుభ్రమైన గోనె సంచిలో తీసుకోవాలి. ఆ మట్టిని నీడలో పరిచిఆరబెట్టాలి. తర్వాత మట్టిని ఒక పొరగా చేసి నాలుగు భాగాలుగా విభజించాలి. మూలలకు ఎదురుగా ఉన్న మట్టిని తీసుకుని మిగిలిన మట్టిని పారేయాలి. ఇలా కనీసం అరకిలో మట్టి వచ్చే వరకు తీసుకోవాలి.ఇలా తీసుకున్న మట్టిని ఒక ప్లాస్టిక్ సంచిలో వేసి రైతు వివరాల వాటిలో ఉంచాలి. భూసార పరీక్షల కేంద్రానికి వ్యవసాయశాఖ అధికారి ద్వారా పంపించాలి. మట్టిని భూసార పరీక్ష కేంద్రంలో పరీక్ష చేసి మట్టిలో ఉన్న లవణాలు, సేంద్రియ కర్బనాలు, నత్రజని, భాస్వరం పొటాష్ తదితర పోషకాల స్థాయిని అధిక దిగుబడికి వాడాల్సిన ఎరువుల మోతాదును సూచిస్తారు.

### భూసార పరీక్షలతో లాభాలు..

పొలాల్లోని ప్రధాన పోషకాలు, సూక్ష్మ పోషకాల స్థాయిని తెలుసుకోవచ్చు. మట్టి పరీక్షల ఫలితాలతో ఏ పంట వేయాలి. ఏ పంటకు ఏయే ఎరువులు ఏ మోతాదులో వేయాలి. అనే విషయాలు తెలుసుకునే అవకాశం ఉంది.పంట పొలాల్లో చౌడ ఆమ్లస్థాయిని నిర్ధారించి వాటిని తగ్గించేందుకు అవసరమైన యాజమాన్య పద్ధతులు పాటించే అవకాశం ఉంటుంది. రసాయన ఎరువులపై అనవసర ఖర్చును తగ్గించుకునే అవకాశం ఉంటుంది.

### 20 నుంచి 30 రోజుల్లో ఫలితాలు..

భూసార పరీక్షకు సేకరించిన మట్టిని వ్యవసాయాధికారులు పరీక్షా కేంద్రాలకు పంపుతారు. అధికారులు పంపిన తర్వాత ఇరవై నుంచి ముప్పై రోజుల్లో ఫలితాలను ఆన్‌లైన్‌లో అందజేస్తారు. దీంతోపాటు రైతుకు భూసార పరీక్షలకు సంబంధించిన ఆరోగ్యకార్డును అందజేస్తారు. ప్రస్తుతం భూసార పరీక్షల మట్టిని సేకరించి అందిస్తే కనీసం నెలరోజుల వరకు ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఏటా సగం రైతులకు సంబంధించిన భూసార పరీక్షలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే సగం మంది రైతులకు చెందని భూసార పరీక్షలు పూర్తిచేయాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు.


### భూసార పరీక్షలు తప్పనిసరి

రైతులు భూసార పరీక్షలు చేయించుని తమ వ్యవసాయ పొలాల్లో అనుకూలమైన పంటలను సాగుచేసుకునేందుకు వీలుంటుంది. అదేవిధంగా అధిక దిగుబడులు సాధించేందుకు సులువుగా ఉంటుంది. భూ సారాన్ని బట్టి ఎంతమేరకు ఎరువులను వాడవచ్చునేది తెలిస్తుంది. ప్రస్తుతం రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ పొలాల్లో ఏయేపంటలు సాగుచేసుకుంటే బాగుంటుందో తెలుసుకునేందుకు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి. రైతులు భూసార పరీక్షలు చేయించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



## 2027 ప్రపంచకప్‌నకు
# బీసీసీఐ భారీ ప్రణాళికలు

2027 వన్డే వరల్డ్ కప్‌నకు ఇంకా ఏడాదిపైగానే సమయం ఉన్నప్పటికీ, బీసీసీఐ ముందుగానే జట్టు రూపకల్పనపై దృష్టి పెట్టింది. గత ఐసీసీ టోర్నీల్లో విజయాలు సాధించిన భారత జట్టు, ఈసారి కూడా ట్రోఫీపై కన్నేసింది. ఇటీవల భారత వన్డే, టెస్ట్ జట్లకు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహిస్తున్నాడు. అయితే అతని కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన మిశ్రమంగా ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలో సిరీస్ కోల్పోవడం, స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో ఓటమి ఎదురవడం బీసీసీఐ ఆలోచనలను ప్రభావితం చేసింది. బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఐపీఎల్ 2026 మ్యాచ్‌లను జాగ్రత్తగా పరిశీలించనుంది. ప్రతి సెలెక్టర్ వారానికి కనీసం ఒక మ్యాచ్‌ను ప్రత్యక్షంగా లేదా టీవీ ద్వారా వీక్షిస్తూ ఆటగాళ్ల ఫామ్, ఫిట్‌నెస్‌ను అంచనా వేయనున్నారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని ఈ కమిటీ వరల్డ్ కప్‌నకు సరైన జట్టును ఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించనుంది. వరల్డ్ కప్ కోసం బీసీసీఐ సుమారు 20 మంది ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేయాలని భావిస్తోంది. ఇందులో శుభ్‌మన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్ వంటి కీలక ఆటగాళ్లు ప్రధానంగా ఉంటారు. కొత్త ఆటగాళ్లను ఎక్కువగా ప్రయోగించకుండా, స్థిరమైన జట్టుతో ముందుకు వెళ్లాలనే ఆలోచన ఉంది. టెస్ట్ క్రికెట్‌లో ప్రయోగాలకు బీసీసీఐ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ వంటి బౌలర్లు ప్రధాన ఎంపికగా కొనసాగనున్నారు. ఆఫ్ఘానిస్థాన్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌లో కూడా వీరే కీలకంగా ఉండనున్నారు. టెస్ట్, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే ఆడుతున్నారు. ఇటీవలి సిరీస్‌ల్లో వీరి ప్రదర్శన స్థిరంగా ఉండటం గమనార్హం. అయితే ప్రతి మ్యాచ్ వీరి కెరీర్‌కు కీలకంగా మారుతోంది. వరల్డ్ కప్ జట్టులో వీరికి స్థానం దక్కుతుందా అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. భారత జట్టు ఈ ఏడాది జూన్‌లో ఆఫ్ఘానిస్థాన్‌తో ఒక టెస్ట్, మూడు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది.

## ఢిల్లీ క్యాపిటల్స్‌కు బ్రేక్
# ఇవ్వనున్న మిచెల్ స్టార్క్

క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2026 రసవత్తర పోరుకు సమయం దగ్గరపడింది. మార్చి 28 నుంచి పండగ మొదలుకావాల్సి ఉండగా, టోర్నీ ప్రారంభానికి ముందే పలు జట్లకు ఊహించని షాకులు తగులుతున్నాయి. తమ జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషిస్తారని భావించిన స్టార్ ప్లేయర్లు గాయాల బారిన పడి దూరం కావడం అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ వంటి జట్లు తమ ప్రధాన అస్త్రాలను కోల్పోయి ఇప్పుడు ప్రత్యామ్నాయాల వేటలో పడ్డాయి. సీజన్ ఆరంభానికి ముందే ఐపీఎల్ గ్లామర్‌ను తగ్గించేలా వరుసగా ఆటగాళ్లు తప్పుకుంటున్న ఈ పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. రాజస్థాన్ రాయల్స్ జట్టుకు సీజన్ మొదలవ్వక ముందే భారీ ఎదురుదెబ్బ తగిలింది. చెన్నై సూపర్ కింగ్స్ నుంచి ట్రేడ్ ద్వారా రాజస్థాన్?లోకి వచ్చిన ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్ సామ్ కరన్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యే అవకాశం ఉంది. మార్చి 5న భారత్ తో జరిగిన టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ తర్వాత ఆయన ఎటువంటి మ్యాచ్ ఆడలేదు. కరన్ లేకపోవడం వల్ల ఆల్ రౌండర్ల విభాగంలో రాజస్థాన్ బలహీనపడనుంది. ప్రస్తుతం ఆ జట్టులో రవీంద్ర జడేజా, డోనోవన్ ఫెరీరా వంటి ఆల్ రౌండర్లు ఉన్నప్పటికీ, కరన్ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడి కోసం రాయల్స్ తీవ్రంగా అన్వేషిస్తోంది. ఈసారి రాజస్థాన్ రాయల్స్ జట్టుకు సరికొత్త సారథి రాబోతున్నాడు. యువ ఆటగాడు రియాన్ పరాగ్ 2026 సీజన్ లో రాజస్థాన్ జట్టును నడిపించనున్నాడు. మార్చి 30న గౌహతి వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే పోరుతో రాజస్థాన్ తన ఆటను ప్రారంభించనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 4న అహ్మదాబాద్‌లో గుజరాత్‌తో, ఏప్రిల్ 7, 10 తేదీల్లో గౌహతిలోనే ముంబై, బెంగళూరు జట్లతో తలపడనుంది. సామ్ కరన్ లేని లోటును రియాన్ పరాగ్ తన కెప్టెన్సీలో ఎలా అధిగమిస్తాడో చూడాలి. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కూడా తన ప్రధాన పేసర్ మిచెల్ స్టార్క్ సేవలను ఆరంభ మ్యాచుల్లో కోల్పోనుంది. గతేడాది వేలంలో రూ. 11.75 కోట్లకు ఢిల్లీ సొంతం చేసుకున్న ఈ ఆసీస్ స్పీడ్ గన్, టోర్నీ మొదట్లో అందుబాటులో ఉండడు. రాబోయే అంతర్జాతీయ షెడ్యూల్ దృష్టిలో ఉంచుకుని స్టార్క్ కు విశ్రాంతి అవసరమని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. పవర్ ప్లే ఓవర్లలో వికెట్లు తీయడంలో దిట్ట అయిన స్టార్క్ లేకపోవడం వల్ల ఢిల్లీ బౌలింగ్ విభాగంలో పట్టు కోల్పోయే ప్రమాదం ఉంది. ఆయన మళ్లీ ఎప్పుడు జట్టులో చేరుతాడనేది రాబోయే వారాల్లో రిటర్న్ టు ప్లే ప్రోటోకాల్స్ బట్టి తెలుస్తుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు పరిస్థితి కూడా ఏమీ బాగోలేదు. ఆ జట్టు ఆల్ రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ పాదానికి గాయం కావడంతో ఐపీఎల్ 2026 నుంచి పూర్తిగా తప్పుకున్నాడు. రూ. 3 కోట్లకు కొనుగోలు చేసిన ఎడ్వర్డ్స్, తన ఐపీఎల్ అరంగేట్రం కోసం ఇంకా వేచి చూడాల్సిందే. బిగ్ బాష్ లీగ్?లో 19 వికెట్లు తీసి మంచి ఫామ్?లో ఉన్న ఎడ్వర్డ్స్ దూరం కావడం ఎస్ఆర్‌హెచ్?కు పెద్ద లోటే. ఇప్పటికే కమిన్స్ గాయం వల్ల ఆందోళనలో ఉన్న హైదరాబాద్ కు ఇది అదనపు భారం. సన్ రైజర్స్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ వెన్నునొప్పి కారణంగా సీజన్ ఆరంభ మ్యాచులకు దూరం కావడంతో, ఇషాన్ కిషన్ జట్టు పగ్గాలు చేపట్టనున్నాడు. కమిన్స్ కోలుకునే వరకు ఇషాన్ నాయకత్వంలోనే హైదరాబాద్ బరిలోకి దిగనుంది. మార్చి 28న బెంగళూరులో డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్‌సీబీతో జరిగే తొలి మ్యాచ్ లోనే ఇషాన్ తన కెప్టెన్సీ సత్తాను నిరూపించుకోవాల్సి ఉంది. కొత్త కెప్టెన్, కీలక బౌలర్ల గైర్హాజరీలో సన్ రైజర్స్ ప్రయాణం ఎలా సాగుతుందో అన్నది ఆసక్తికరంగా మారింది. కేవలం స్టార్క్, కమిన్స్ మాత్రమే కాకుండా జోష్ హేజిల్‌వుడ్, నాథన్ ఎల్లిస్ వంటి ఇతర ఆస్ట్రేలియా పేసర్లు కూడా గాయాల కారణంగా ఆరంభ మ్యాచులకు దూరం కానున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




# మణిరత్నం.. రహమాన్ కాంబో

**సాయిపల్లవి, విజయ్ సేతుపతి మూవీ**

దిగ్గజ దర్శకుడు మణిరత్నం తన ఆస్థాన సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్‌తో మరోసారి చేతులు కలుపబోతున్నాడు. 1992లో 'రోజా' సినిమాతో మొదలైన వీరిద్దరి అద్భుత ప్రయాణం, ఇప్పుడు 19వ సారి ఈ కొత్త సినిమాతో కొనసాగబోతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి హీరోగా నటించబోతుండగా.. 'నేచురల్ స్టార్' సాయి పల్లవి మణిరత్నం సినిమాలో హీరోయిన్‌గా నటించబోతుంది. గత కొద్ది రోజులుగా ఈ సినిమాకు యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ పనిచేస్తారనే ప్రచారం జరిగినప్పటికీ, వాటన్నింటికీ చెక్ పెడుతూ మద్రాస్ టాకీస్ సంస్థ రెహమాన్ పేరును అధికారికంగా ప్రకటించింది.

# ఉస్తాద్ భగ్ సింగ్ హిట్ టాక్

ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా బాగుందన్న అభిప్రాయం రావడం ఎంతో ఆనందాన్నిచ్చిందని దర్శకుడు హరీష్‌శంకర్ అన్నారు. ఆయన దర్శకత్వంలో... పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కిన




చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవిశంకర్.వై సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రం ఉగాది సందర్భంగా గురువారం విడుదలైంది. ఈ సందర్భంగా చిత్రబృందం విలేకర్ల సమావేశం నిర్వహించింది. దర్శకుడు మాట్లాడుతూ 'పవన్‌కల్యాణ్ అభిమానులు ఫోన్ చేసి 'అన్నా సినిమా చాలా బాగుంది' అంటున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులకూ నచ్చేలా సినిమాని మలిచాం. తొలి రోజు నుంచీ ఓ కమర్షియల్ సినిమా తీస్తున్నానని, ఒకప్పటిలా హుషారైన పవన్‌కల్యాణ్ ఇందులో కనిపిస్తారని చెబుతూ వచ్చా. సినిమా చూసినవాళ్లు ఈ సినిమాలో ఇన్ని అంశాలు ఉన్నాయని మాకు తెలియదంటూ ఆశ్చర్యపోతున్నారు. ఇందులోని ప్రతి పాత్ర బాగా పండింది. అందరికృషితోనే ఇంత మంచి సినిమా చేయగలిగాం అన్నారు. నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ థియేటర్ల దగ్గర పండగ వాతావరణం కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అమెరికా అనే తేడా లేకుండా అన్ని చోట్లా ప్రేక్షకులు సినిమాని ఆస్వాదిస్తున్నారు. మేం ఊహించిన దానికంటే మంచి స్పందన వచ్చింది. పవన్ కల్యాణ్ వన్ మేన్ షో ఇది. హరీశ్‌శంకర్ ఎంతో బాధ్యతగా 'గబ్బర్‌సింగ్' సినిమాని మించేలా తెరకెక్కించారు. కచ్చితంగా భారీ వసూళ్లు సాధిస్తుందీ చిత్రం' అన్నారు. నిర్మాత రవిశంకర్.వై మాట్లాడుతూ 'పెద్ద హీరో నుంచి వాణిజ్య ప్రధానమైన సినిమా వచ్చి చాలా కాలమైంది. ఇందులో కుటుంబ ప్రేక్షకులు మెచ్చే అంశాలూ ఉన్నాయి. మాకు ఎప్పటికీ గుర్తుండిపోయే ఈ సినిమా విజయంపై మేం సంతోషంగా ఉన్నాం' అన్నారు. ఈ కార్యక్రమంలో కళా దర్శకుడు ఆనంద్‌సాయి,

## దురంధర్ -2 కు
# మంచి రెస్పాన్స్

దేశభక్తి అంశాలతో కూడిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ఓ ట్రెండ్ సెట్ చేసింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ మూవీ సీక్వెల్ 'ధురంధర్ 2' కూడా బాక్సాఫీసు వద్ద దూసుకెళుతోంది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నటుడు రాకేశ్ బేడీ ఈ విజయంపై హర్షం వ్యక్తంచేశారు. ఈ రెండు సినిమాల్లో కీలకమైన జమిల్ జమాల్ పాత్ర పోషించిన ఆయన.. తన పెర్ఫామెన్స్‌పై హీరో రణ్‌వీర్ సింగ్ ఇచ్చిన ప్రశంసను గుర్తుచేసుకున్నారు. ఈ చిత్ర బృందమంతా సెట్స్‌లో కలివిడిగా ఉండేది. నా పాత్ర షూటింగ్ పూర్తయిన రోజు.. రణ్‌వీర్ మైక్ తీసుకొని 'ఒకవేళ ఈ మూవీ రూ.1000 కోట్లు వసూలుచేస్తే.. అందులో రూ.500 కోట్లు రాకేశ్ వల్లే వస్తాయి' అని చెప్పారు. ఓ నటుడిగా ఇంతకుమించి ఏం కావాలి?' అని పేర్కొన్నారు. సీనియర్ పొలిటీషియన్‌గా నయవంచక పాత్రలో రాకేశ్ బేడీ అదరగొట్టారు. ముఖ్యంగా 'ధురంధర్ 2'లో ఈ పాత్ర ఇచ్చే ట్విస్ట్ ప్రేక్షకులకు ఓ ట్రీట్. బాలీవుడ్‌లో 47 ఏళ్ల ప్రస్థానం రాకేశ్ బేడీది. 'ధురంధర్' డైరెక్టర్ ఆదిత్యధర్ గతంలో తెరకెక్కించిన మరో హిట్ మూవీ 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్'లోనూ నటించారు. సినీప్రియుల ఆసక్తిని దృష్టిలోపెట్టుకొని 'ధురంధర్ 2'ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసిన సంగతి తెలిసిందే. తొలిరోజే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా రూ.172 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. నెట్ పరంగా రూ.145 కోట్లు అని పేర్కొన్నాయి. ఇందులో దాదాపు రూ.100 కోట్లు హిందీలోనే రావడం గమనార్హం. పెయిడ్ ప్రివ్యూల ద్వారా రూ.40? కోట్లు వచ్చాయని తెలిసింది. నెట్ కలెక్షన్లలో ఫస్ట్‌డే అత్యధిక వసూలు చేసిన బాలీవుడ్ మూవీగా 'ధురంధర్ 2' రికార్డులు నెలకొల్పింది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# దేవరకొండలో భారీగా నల్ల బెల్లం పట్టివేత

## ముగ్గురు అరెస్ట్, రూ. 10 లక్షల ఆస్తి సీజ్

అక్షరకలం దేవరకొండ

నల్గొండ అసిస్టెంట్ కమిషనర్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) బి. సంతోష్ ఆదేశాల మేరకు, ఏఈఎస్ ఎ. కిషన్ పర్యవేక్షణలో ఆదివారం తెల్లవారుజామున దేవరకొండ మండలం పడమటి పల్లి క్రాస్ రోడ్డు సమీపంలో ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా తరలిస్తున్న భారీ మొత్తంలో నల్ల బెల్లం, ఫిట్కారీ (అల్యూమినియం ) పట్టుబడ్డాయి. వీటికి సంబంధించి రెండు వేర్వేరు కేసులు నమోదు చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు.కొండమల్లేపల్లికి చెందిన సంపంగి రాములు అనే వ్యక్తిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 900 కిలోల నల్ల బెల్లం (30 బ్యాగులు), 50 కిలోల ఫిట్కారీ, ఒక మోటరోలా



మొబైల్ ఫోన్, రవాణాకు ఉపయోగిస్తున్న మహీంద్రా బొలెరో మ్యాక్స్ ట్రక్కు (టీజీ .0ఎస్ టి .9996) స్వాధీనం చేసుకున్నారు. దేవరకొండకు చెందిన పత్లావత్ లాలు, కొండమల్లేపల్లికి చెందిన అంగోత్ తరుణ్‌లను అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుండి 900 కిలోల నల్ల బెల్లం, 20 కిలోల ఫిట్కారీ, 10 లీటర్ల నాటు సారా , రెండు వివో మొబైల్ ఫోన్లతో పాటు రవాణాకు ఉపయోగిస్తున్న మారుతీ 800 కారు (ఏపీ .10ఏ జె .1159), మారుతీ ఆల్టో కారు (ఏపీ .28దీదీ.4312)లను సీజ్ చేశారు.1800 కిలోలు,ఫిట్కారీ (అల్యూమినియం ): 70 కిలోలు,నాటు సారా: 10 లీటర్లు,వాహనాలు: 3 (బొలెరో, మారుతీ 800, ఆల్టో),మొత్తం విలువ: సుమారు రూ. 10 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్, కానిస్టేబుళ్లు శేఖర్ రెడ్డి, నాగరాజు మరియు అనిల్ పాల్గొన్నారు. పట్టుబడిన నిందితులను, స్వాధీనం చేసుకున్న సామాగ్రిని తదుపరి చర్యల నిమిత్తం దేవరకొండ ఎస్.హెచ్.ఓ కు అప్పగించినట్లు అధికారులు తెలిపారు.

# సీజ్ చేసిన వాహనాల బహిరంగ వేలం.

అక్షరకలం దేవరకొండ

దేవరకొండ ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడి, సీజ్ చేయబడిన వాహనాలకు మార్చి 24, 2026న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఇూజూ) సమక్షంలో దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ఈ వేలం ప్రక్రియ కొనసాగుతుంది. మార్చి 24వ తేదీ ఉదయం 10:00 గంటలకు. వేలంలో పాల్గొనదలచిన వారు ద్విచక్ర వాహనాల (టూ వీలర్స్ ) కోసం రూ. 10,000/-, నాలుగు చక్రాల వాహనాల (ఫోర్ వీలర్స్ ) కోసం రూ. 30,000/- సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలి.వేలంలో వాహనాలను దక్కించుకోలేకపోయిన వారికి వారు చెల్లించిన డిపాజిట్ సొమ్మును అదే రోజు తిరిగి ఇచ్చివేయబడుతుంది.ఆసక్తి గల బిడ్డర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్ణీత సమయానికి వేదిక వద్దకు చేరుకోవాలని కోరడమైనది. వాహనాల జాబితా, వేలం నిబంధనలు మరియు ఇతర పూర్తి వివరాల కోసం దేవరకొండ ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించగలరు.

# సంతాప సభను జయప్రదం చేయాలి

## ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి

యాదాద్రి భువనగిరి అక్షర కలం




న్యాయవాదుల ప్రాథమిక హక్కులు ,రక్షణ చట్టంకై అనేక ఉద్యమాలు చేసిన ఆలిండియా లాయర్స్ యూనియన్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, మారపాక వెంకన్న సంతాప సభను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐ లు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొల్లేపల్లి కుమార్ లు పిలుపునిచ్చారు. ఆదివారం వారు మీడియాతో మాట్లాడారు. సీనియర్ న్యాయవాది మారపాక వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించారని, వారి ఆదర్శాలను ముందుకు తీసుకుపోవాలని వారన్నారు. సూర్యాపేట జిల్లాలోని పబ్లిక్ క్లబ్ లో సోమవారం జరిగే సంతాప సభకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల లాయర్స్ యూనియన్ నాయకులు, నూతనంగా ఎన్నికైన బార్ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని వారు తెలిపారు. సంతాప సభకు సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని కోర్టుల న్యాయవాదులు, వివిధ జిల్లాల న్యాయవాదులు, శ్రేయోభిలాషులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, మారపాక వెంకన్న సంతాప సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రభుత్వ విప్ వేముల వీరేశంకు గౌడ సంక్షేమ సంఘం ఘన సన్మానం



అక్షర కలం : చిట్యాల

తెలంగాణ రాష్ట్ర శాసనసభ విప్‌గా నూతనంగా నియమించబడిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చిట్యాల గౌడ సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాట్లాడుతూ వేముల వీరేశం విప్ పదవి దక్కడం నకిరేకల్ నియోజకవర్గానికి గర్వకారణమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయికి చేరేలా కృషి చేయాలని కోరారు.

**సన్మానం అనంతరం వేముల వీరేశం మాట్లాడుతూ..**

తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసం, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. తనను అభినందించిన గౌడ సంక్షేమ సంఘం నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కనకదుర్గ గుడి చైర్మన్ ఆంజనేయులు గౌడ్, ఆరో వార్డు కౌన్సిలర్ జెర్రిపోతుల సత్యనారాయణ గౌడ్, కోశాధికారి రేకుల గడ్డ నరసింహ గౌడ్, ఉపాధ్యక్షులు పంతంగి వెంకన్న గౌడ్, పుల్లంల కోటయ్య గౌడ్, పంతంగి కరుణాకర్ గౌడ్, బొడ్డు శంకర్ గౌడ్, కాసుల రాములు గౌడ్, కాసుల బాలరాజు, గుండాల సతయ్య, కొంపల్లి శ్రీను, గురిజ అశోక్, రేగులగడ్డ జగన్, బత్తుల స్వామి, ఉయ్యాల శ్రీను, పొలగోని వెంకన్న, ఉయ్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


# సీజ్ చేసిన వాహనాల బహిరంగ వేలం.

అక్షరకలం దేవరకొండ

దేవరకొండ ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడి, సీజ్ చేయబడిన వాహనాలకు మార్చి 24, 2026న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఇూజూ) సమక్షంలో దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ఈ వేలం ప్రక్రియ కొనసాగుతుంది. మార్చి 24వ తేదీ ఉదయం 10:00 గంటలకు. వేలంలో పాల్గొనదలచిన వారు ద్విచక్ర వాహనాల (టూ వీలర్స్ ) కోసం రూ. 10,000/-, నాలుగు చక్రాల వాహనాల (ఫోర్ వీలర్స్ ) కోసం రూ. 30,000/- సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలి.వేలంలో వాహనాలను దక్కించుకోలేకపోయిన వారికి వారు చెల్లించిన డిపాజిట్ సొమ్మును అదే రోజు తిరిగి ఇచ్చివేయబడుతుంది.ఆసక్తి గల బిడ్డర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్ణీత సమయానికి వేదిక వద్దకు చేరుకోవాలని కోరడమైనది. వాహనాల జాబితా, వేలం నిబంధనలు మరియు ఇతర పూర్తి వివరాల కోసం దేవరకొండ ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించగలరు.


# బీసీలను వంచిస్తున్న రేవంత్ ప్రభుత్వం

## మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ ధ్వజం





అక్షరకలం ఆలేరు

రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీలను అడుగడుగునా మోసం చేస్తోందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని దొంతిరి సోమిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల సంక్షేమంపై ప్రభుత్వం చెబుతున్న మాటలకు, చేస్తున్న పనులకు పొంతన లేదని భిక్షమయ్య గౌడ్ విమర్శించారు.?బీసీల అభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, ఆచరణలో ఆ హామీని తుంగలో తొక్కిందని ఆరోపించారు. ఏటా రూ. 20 వేల కోట్లు ఇస్తామని, బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. ఈ రిజర్వేషన్లు అమలైతేనే విద్య, వైద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు నిజమైన న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బీసీల కోసం ప్రత్యేకంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేస్తామని, జాతీయ స్థాయికి ఈ ప్రతిపాదనను తీసుకెళ్తామని చెప్పిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిందని భిక్షమయ్య గౌడ్ గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ఆ హామీని నెరవేర్చకుండానే నిర్వహించడం బీసీ సమాజాన్ని మోసం చేయడమేనని ధ్వజమెత్తారు.ప్రభుత్వంలోని బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు మౌనం వీడాలి. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై వారు గళం విప్పాల్సిన అవసరం ఉందని అన్నారు బీసీల హక్కుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, లేనిపక్షంలో బీసీ సమాజం తగిన బుద్ధి చెబుతుందని ఆయన హెచ్చరించారు.

# పచ్చదనం, పరిశుభ్రతలో 22వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్

అక్షరకలం యాదగిరిగుట్ట

భువనగిరి పట్టణంలోనే 22వ వార్డును పచ్చదనం, పరిశుభ్రతలో మొదటి స్థానంలో నిలపడమే తన లక్ష్యమని కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ అన్నారు. ఆదివారం వార్డులోని న్యూ రామ్ నగర్ పరిధిలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని మున్సిపల్ అధికారుల సహకారంతో ఆయన స్వయంగా పర్యవేక్షించి తొలగించారు.?న్యూ రామ్ నగర్ లోని తోట ముత్యాలు ఇంటి ముందు చాలా కాలంగా పిచ్చిమొక్కలు పెరిగి, పాములు, దోమలతో ఇబ్బంది పడుతున్న తరుణంలో.. మున్సిపల్ డోజర్ సిబ్బందితో ఆ ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేయించారు.వార్డులో వెలగని వీధి దీపాలను గుర్తించి, వెంటనే వాటికి మరమ్మత్తులు చేయించి వెలిగించారు వార్డును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వార్డు అభివృద్ధికి ప్రజల సలహాలు, సూచనలు ఎంతో అవసరమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.




# తెలంగాణలో సరికొత్త చరిత్ర

## ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నర్రి లింగస్వామి ఆరోతేజ

అక్షరకలం చౌటుప్పల్



దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెడుతూ ప్రజా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. జూన్ 2వ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ పథకంపై కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నర్రి లింగస్వామి ఆరోతేజ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఈ పథకం ప్రతి పేద కుటుంబానికి కొండంత అండగా నిలుస్తుంది. ఇలాంటి సాహసోపేతమైన పథకాన్ని తీసుకురావాలనే ఆలోచన గత ప్రభుత్వాలకు ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ప్రణాళికలో లేని కొత్త పథకాలను కూడా అమలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది. ప్రభుత్వంపై విమర్శలు చేసే ప్రతిపక్ష నాయకులు, గతంలో తాము చేయలేని పనులను ఇప్పుడు ప్రభుత్వం చేస్తుంటే చూసి ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# మరోసారి గుత్తా ఉమాకే బాధ్యతలు

## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం అందజేత

## శుభాకాంక్షల వెల్లువ

అక్షరకలం చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్‌చందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. నియామక పత్రం అందజేత హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మరియు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు కలిసి ఉమా ప్రేమ్‌చందర్ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. తమపై నమ్మకంతో వరుసగా రెండోసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు ఉమా ప్రేమ్‌చందర్ రెడ్డి పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ఇతర జిల్లా నాయకులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారుపార్టీ బలోపేతానికి, కార్యకర్తల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఉమా ప్రేమ్‌చందర్ రెడ్డి నియామకం పట్ల స్థానిక కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే బాలు నాయక్

### దేవరకొండలో రూ. 99.11 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### జూన్ 2 నుంచి 5 లక్షల జీవిత బీమా ప్రారంభం





అక్షరకలం దేవరకొండ

పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని తన నివాస ప్రాంగణంలో (వ్యవసాయ మార్కెట్ యార్డ్) ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) చెక్కులను ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 99 మంది లబ్ధిదారులకు రూ. 99,11,484 విలువ గల చెక్కులను అందజేశామన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి:

కొండమల్లేపల్లి: 11 చెక్కులు (రూ. 11,01,276)
చింతపల్లి: 25 చెక్కులు (రూ. 25,02,900)
చందంపేట: 43 చెక్కులు (రూ. 43,04,988)
డిండి: 20 చెక్కులు (రూ. 20,02,320)

గడచిన రెండు సంవత్సరాలలో నియోజకవర్గంలో 3,526 జవీ=ఖీ చెక్కుల ద్వారా దాదాపు రూ. 16 కోట్లు, అలాగే 293 మందికి ఎల్ వో సి ద్వారా రూ. 9 కోట్ల మేర వైద్య సహాయం అందించామని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న నూతన పథకాలను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రకటించారు: జూన్ 2, 2026 నుండి రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల కుటుంబాలకు, సామాజిక అంతరాలతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నారు. 2026-27 విద్యా సంవత్సరం నుండి ప్రీ-ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన బ్రేక్‌ఫాస్ట్ అందించనున్నారు. ఇందులో భాగంగా వారానికి మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ పంపిణీ చేస్తారు. అత్యవసర పరిస్థితుల్లో పేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడుతా

### అమ్‌ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు యార శ్రీను



అక్షరకలం నల్గొండ

రాష్ట్ర ప్రభుత్వం అవాలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా అధ్యక్షుడు యార శ్రీను పేర్కొన్నారు. ఆదివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తనపై నమ్మకంతో అమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించిన ఆ పార్టీ తెలంగాణా ఇంచార్జి ప్రియాంక కాక్కర్ కి, రాష్ట్ర కన్వీనర్ హేమాజిల్లోకి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాముగౌడ్ కి, జనరల్ సెక్రటరీ అన్సారీ కి ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. తనకిచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యల పైన పోరాడుతానని పేర్కొన్నారు. అదేవిధంగా పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలను భాగ్యస్వామ్యం చేస్తానని తనపై ఉంచిన నమ్మకాన్ని నిరంతరం ప్రజల పక్షాన నిలబడతానని అన్నారు. అదేవిధంగా తమ ఎన్నికకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

## పేద విద్యార్థులపై గరికపాటి విష ప్రవచనాలు

### ప్రభుత్వం అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ డిమాండ్



అక్షరకలం నల్గొండ

పేద విద్యార్థులపై అవాకులు చవాకులు పేలుతూ, ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను దిగజార్చేలా మాట్లాడుతున్న గరికపాటి నరసింహారావుపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని సుందరయ్య భవనంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రవచనాల పేరుతో విద్యార్థులను ఉద్దేశించి అసభ్యంగా, అవమానకరంగా మాట్లాడటం గరికపాటికి తగదని ఆమె మండిపడ్డారు. విద్యార్థులను 'శోభనం పెళ్లికొడుకు'తో పోల్చడం విద్యార్థి లోకాన్ని తీవ్రంగా అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదరికాన్ని ఎగతాళి చేయడం. పేద పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని వ్యాఖ్యానించడం వారి పేదరికాన్ని ఎగతాళి చేయడమేనని ఆమె అన్నారు. ఆకలి విలువ తెలియని వారు ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం.. విద్యార్థుల హాజరును పెంచడానికి, డ్రాప్ అవుట్‌లను తగ్గించడానికి, పౌష్టికాహార లోపాన్ని నివారించడానికి ఉద్దేశించినదని ఆమె గుర్తు చేశారు.? అణగారిన వర్గాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలపై అపనిందలు మోపుతున్న గరికపాటి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని, ప్రభుత్వం ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తుమ్మల పద్మ డిమాండ్ చేశారు.

## పి.ఎం. సడక్ యోజన రోడ్డు పనులను పరిశీలించిన భాజపా నాయకులు

అక్షర కలం బీబీనగర్



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద సీసీ రోడ్ల నిర్మాణానికి 2 కోట్ల 75 లక్షలు రూపాయలు మంజూరు అయ్యాయి. మండలం లోని లక్ష్మీదేవి గూడెం నుండి రాఘవాపురం వరకు, బ్రాహ్మణపల్లి నుండి ఎర్రబెట్టతండా వరకు జరుగుతున్న సిసి రోడ్డు పనులను భాజాపా రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, భాజాపా శ్రేణులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీ ఎం సడక్ యోజన సీసీ రోడ్డు పనులను నాణ్యతతో, మరియు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ భాజపా మండల అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, రాష్ట్ర నాయకులు కొలను లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, నాయకులు సురకంటి బాల్ రెడ్డి, సురకంటి మహిపాల్ రెడ్డి, కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు పాల్గొన్నారు

# మహిళా శక్తితోనే ఆర్థిక సాధికారత

### ఎమ్మెల్యే బాలు నాయక్

### డిండి మండలంలో రూ. 10 లక్షలతో మహిళా సమాఖ్య భవనాలకు శంకుస్థాపన

### సిసి రోడ్ల ప్రారంభోత్సవం.. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

### వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, బ్రేక్ ఫాస్ట్





అక్షరకలం దేవరకొండ

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా 'మహిళా శక్తి మిషన్' పనిచేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం డిండి మండలంలోని సోమ్లా తండా, కామేపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ నిధులు రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ సమాఖ్య భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పండగ ఎమ్మెల్యే బాలు నాయక్ గారు మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు: ఎర్రారం, టీ. గౌరారం, ఖానాపూర్, పెద్ద తండా, చెరుకు పల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. టీ. గౌరారం, ఖానాపూర్ గ్రామాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. టీ. గౌరారం హైస్కూల్ ప్రహరీ గోడ, ఆహార ధాన్య నిల్వ గోదాం పనులకు శంకుస్థాపన చేశారు. 2026-27 విద్యా సంవత్సరం నుండి విద్యార్థుల కోసం విప్లవాత్మక పథకాలను ప్రవేశపెడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఇకపై మధ్యాహ్న భోజనం అందిస్తామన్నారు. ప్రీ-ప్రైమరీ నుండి ఇంటర్ వరకు వారానికి 3 రోజులు పాలు, 3 రోజులు రాగిజావతో కూడిన అల్పాహారాన్ని అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవలి బడ్జెట్ గురించి మాట్లాడుతూ.. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశయాలకు ప్రతిరూపం. ఆర్భాటాలకు పోకుండా ఆర్థిక క్రమశిక్షణతో, పేదవాడి కన్నీరు తుడిచేలా రూపొందించిన బ్లూ ప్రింట్ ఇది" అని కొనియాడారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహిళా సంఘాల బలోపేతానికి సమాఖ్య భవనాలు కీలకం. ఈ నిర్మాణాలను నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

### పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం

అక్షరకలం దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని తాటికోల్ గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. గ్రామంలోని పలు వీధుల్లో వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్రభుత్వ విద్యుత్తు ఆదా చేయాలని ప్రచారం చేస్తున్నప్పటికీ, ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతోంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యోదయం అయిన తర్వాత కూడా లైట్లు ఆర్పకపోవడం వల్ల విద్యుత్ వృథా అవుతోంది. ఈ విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు ఫిర్యాదు చేసినా, ఆయన నుంచి ఎలాంటి స్పందన లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు కూడా లైట్లు వెలగడం వల్ల ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతోందని గ్రామస్థులు మండిపడుతున్నారు. కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పినా "చూద్దాం.. చేద్దాం" అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, కనీసం స్విచ్‌లు ఆర్పే బాధ్యతను కూడా ఎవరికీ అప్పగించలేదని విమర్శిస్తున్నారు. ఒకవైపు గ్రామంలో ఇతర సమస్యలు ఉన్నా పట్టించుకోని అధికారులు, కనీసం విద్యుత్ వృథాను అరికట్టడంలో కూడా విఫలమవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని తాటికోల్ గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



## నేడు కొండమల్లేపల్లి గ్రామ సభ

### పశువుల సంత బహిరంగ వేలంపై కీలక చర్చ

అక్షరకలం దేవరకొండ

నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నేడు ఉదయం గ్రామ సభ నిర్వహించనున్నట్లు పంచాయతీ వర్గాలు వెల్లడించాయి. గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారమే అజెండాగా ఈ సభ జరగనుంది. ఈ గ్రామ సభలో ప్రధానంగా మండల కేంద్రంలోని వివిధ వార్డుల్లో నెలకొన్న డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల సమస్యలపై వార్డు సభ్యులు, గ్రామస్థులు చర్చించనున్నారు. ప్రజా సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ సభను వేదికగా చేసుకోనున్నారు. కొండమల్లేపల్లి గ్రామంలో ప్రసిద్ధి గాంచిన పశువుల సంత నిర్వహణకు సంబంధించి ఈ ఏడాది బహిరంగ వేలం పాటపై గ్రామ సభలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. వేలం నిబంధనలు, ఆదాయ వనరుల పెంపుపై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించనున్నారు. కొండమల్లేపల్లి గ్రామ పౌరులందరూ ఈ గ్రామ సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలి. తమ వార్డుల్లోని సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి, గ్రామాభివృద్ధికి అవసరమైన విలువైన సలహాలు, సూచనలు అందించాలని గ్రామ పంచాయతీ యంత్రాంగం పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో పారదర్శకతను పెంచేందుకు నిర్వహించే ఈ సభకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, యువత అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

### పార్టీ జిల్లా నూతన కార్యవర్గం తో ప్రమాణం

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

యాదాద్రి భువనగిరి అక్షర కలం






యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం భువనగిరి లోని వివేరా హోటల్ లో ఆదివారం జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పి సీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మొదటిసారిగా భువనగిరి జిల్లాకు వచ్చారు. నూతన జిల్లా కార్యవర్గ సభ్యులుతో ప్రమాణం చేయించి, నియామక పత్రాలను అందజేసారు . ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రచారం చేయుటలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుండాలని ఆయన కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకాన్ని పూర్తిగా అధ్యయనం చేసి ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ మరో పదేళ్ళు అధికారంలో ఉండే విధంగా పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి, తుంగతుర్తి, ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్ర కుంభం మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ, టిపిసీసీ ప్రధాన కార్యదర్శి పల్లే శ్రీనివాస్ గౌడ్, నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి, నీలం పద్మ, ఆడెం సంజీవరెడ్డి భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజూల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, మండల అధ్యక్షులు ఎలిమినేటి చిన్న కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి, పోత్నక్ ప్రమోద్ కుమార్, పొట్టోల్ల శ్యాం గౌడ్, నూతనంగా నియమించబడిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గం సభ్యులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం

### ఎమ్మెల్యే బాలు నాయక్

### తాటికోల్ రైతు ఉత్సవాల్లో పాల్గొన్న మారుపాకుల అరుణాసురేష్ గౌడ్

అక్షరకలం దేవరకొండ







రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన - రైతు ఉత్సవాల'లో భాగంగా, దేవరకొండ మండలంలోని తాటికోల్ గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతు వేదికలో ఆదివారం సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు భరోసా - యాసంగి పంట 2026 నిధులను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఎడ్లబండిపై వినూత్నంగా తరలిరాగా, ఆయనతో పాటు మాజీ జడ్పీటీసీ మారుపాకుల అరుణాసురేష్ గౌడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ రైతు వేదికలో సామాన్య రైతులతో కలిసి కూర్చుని ముఖ్యమంత్రి ప్రసంగాన్ని, కార్యక్రమాన్ని వీక్షించారు. రైతు భరోసా నిధులు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కావడం పట్ల అయన సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న ఈ తోడ్పాటు రైతుల పెట్టుబడి కష్టాలను తీరుస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ఎడ్లబండిపై చేరుకుని రైతులతో మమేకమైన తీరును అభినందిస్తూ, ప్రజాప్రతినిధులంతా రైతుల వెంటే ఉన్నారని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు మేలు జరుగుతోంది. నేడు విడుదలైన యాసంగి రైతు భరోసా నిధులు ప్రతి పేద రైతుకు కొండంత అండగా నిలుస్తాయి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మారుపాకుల అరుణాసురేష్ గౌడ్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భారీ సంఖ్యలో రైతులు పాల్గొని, నిధుల విడుదల యాసంగి నిధుల విడుదలకు హర్షం వ్యక్తం చేశారు.

## పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగం ఉండాల్సిందే

### యాదాద్రిలో 'జై భీం మహాసేన' యాత్రకు ఘనస్వాగతం

### 6వ తరగతి నుంచే రాజ్యాంగ బోధన చేపట్టాలి

### ప్రభుత్వానికి 'విజ్ఞాన వేదిక' డిమాండ్



అక్షరకలం యాదాద్రిభువనగిరి

భారత రాజ్యాంగాన్ని ఆరో తరగతి నుండి పదవ తరగతి ఆపై చదువుల వరకు పాఠ్యాంశంలో చేర్చాలని జై భీం మహాసేన విశ్వజన కళా మండలి విజ్ఞాన వేదిక చేపట్టిన యాత్ర ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ యాత్రకు యాదాద్రి భువనగిరి జిల్లా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఇన్చార్జ్ ఎర్రవెల్లి నరసయ్య స్వేరో ప్రజా సంఘాల జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య , బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ ఎం.శ్రీశైలం గౌడ్, నీల యాదగిరి లు స్వాగతం పలికారు. అంబేద్కర్ జగ్జీవన్ రావ్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసిన అనంతరం, జె ఎం ఎం హెచ్ పి ఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్యాంగశీ అంజయ్య, వై అలెగ్జాండర్ ప్రభు, ఎస్ బాలస్వామి, రాష్ట్ర నాయకులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ఆరో తరగతి నుండి పదవ తరగతి, ఆ పై చదువుల వరకు కూడా పాఠ్యాంశంలో రాజ్యాంగాన్ని ఒక పీరియడ్ గా చెప్పాలని, ఏప్రిల్ 14 వరకు ఈ యాత్ర కొనసాగుతుందని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పెట్టనియెడల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

## బీసీల హక్కుల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### బీసీ జన జాగరణ జాతరను విజయవంతం చేయండి



### కటకం నర్సింగ్ రావు పిలుపు

అక్షరకలం చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కీలక సమావేశానికి 'మన ఆలోచన సాధన సమితి' (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఏప్రిల్ 19వ తేదీన నిర్వహించనున్న బీసీ జన జాగరణ జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తమ పోరాటం ఏ వర్గానికి వ్యతిరేకం కాదని, కేవలం బీసీల ఐక్యత, ఆత్మగౌరవం కోసమేనని నర్సింగ్ రావు స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలతో సంబంధం లేకుండా, ఆర్ఎస్ఎస్ నుంచి రాడికల్ భావజాలం వరకు ఏ సిద్ధాంతం కలిగిన వారైనా, బీసీలందరూ కుల రక్షణ కోసం ఒక్కటి కావాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. తమ సంస్థ ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా గానీ, వ్యక్తులకు అనుకూలంగా గానీ పనిచేయదని ఆయన తేల్చి చెప్పారు. కేవలం బీసీల బాగు కోసం పుట్టిన 'మన ఆలోచన'కు అనుగుణంగానే 'మాస్' అడుగులు ముందుకు పడతాయని వెల్లడించారు. బీసీలకు అత్యంత గౌరవప్రదమైన కుల వృత్తులను ప్రదర్శించి, వాటి ప్రాధాన్యతను చాటిచెబుతామని వివరించారు. బీసీల్లోని అత్యంత వెనుకబడిన వర్గాలు ముందుకు వచ్చి మాస్ ఆలోచనను అందిపుచ్చుకోవాలని కోరారు. ఆట, పాట, మాట ద్వారానే ఈ జన జాగరణ కార్యక్రమం జనంలోకి వెళ్తుందని ఆయన తెలిపారు.?బీసీల సంక్షేమం, హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రెటరీ గోద మల్లికార్జున్ గౌడ్,మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉప్పల వెంకటేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సికిలమెట్ల ప్రభాకర్, నరేందర్, విడం సాయి కిషోర్ నేత పాల్గొన్నారు.

## బైక్ ను ఢీకొట్టిన ఇసుక ట్రాక్టర్

అక్షరకలం దేవరకొండ

పని నిమిత్తం వెళ్తున్న ఓ బైక్ డ్రైవర్‌ను మృత్యువు కబళించింది. ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ నిర్లక్ష్యం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. నేరేడుగొమ్ము మండలానికి చెందిన బుడియాపాక దశరథ (తండ్రి: లింగయ్య) వృత్తిరీత్యా టిప్పర్ డ్రైవర్. ఆదివారం సాయంత్రం సుమారు 6 నుంచి 7 గంటల సమయంలో, తన స్వగ్రామం నేరేడుగొమ్ము నుండి దేవరకొండకు బైక్ పై బయలుదేరారు. మార్గమధ్యలో తిమ్మాపురం గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా వస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ దశరథ నడుపుతున్న బైక్ ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద సమయంలో ట్రాక్టర్‌కు ఒక వైపు లైట్ (సింగిల్ లైట్) మాత్రమే వెలుగుతుండటంతో, ఎదురుగా వస్తున్న వాహనాన్ని దశరథ సరిగ్గా అంచనా వేయలేకపోయారని స్థానికులు పేర్కొంటున్నారు. చీకటిలో ట్రాక్టర్ అని గుర్తించే లోపే ఈ ఘోర ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. మృతుడు దశరథకు భార్య, ముగ్గురు పిల్లలు (ఇద్దరు ఆడపిల్లలు, ఒక బాబు) ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రమాదంపై పోలీసులు సమాచారం అందుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## నేడు కొండమల్లేపల్లి గ్రామ సభ

### పశువుల సంత బహిరంగ వేలంపై కీలక చర్చ

అక్షరకలం దేవరకొండ

నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నేడు ఉదయం గ్రామ సభ నిర్వహించనున్నట్లు పంచాయతీ వర్గాలు వెల్లడించాయి. గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారమే అజెండాగా ఈ సభ జరగనుంది. ఈ గ్రామ సభలో ప్రధానంగా మండల కేంద్రంలోని వివిధ వార్డుల్లో నెలకొన్న డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల సమస్యలపై వార్డు సభ్యులు, గ్రామస్థులు చర్చించనున్నారు. ప్రజా సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ సభను వేదికగా చేసుకోనున్నారు. కొండమల్లేపల్లి గ్రామంలో ప్రసిద్ధి గాంచిన పశువుల సంత నిర్వహణకు సంబంధించి ఈ ఏడాది బహిరంగ వేలం పాటపై గ్రామ సభలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. వేలం నిబంధనలు, ఆదాయ వనరుల పెంపుపై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించనున్నారు. కొండమల్లేపల్లి గ్రామ పౌరులందరూ ఈ గ్రామ సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలి. తమ వార్డుల్లోని సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి, గ్రామాభివృద్ధికి అవసరమైన విలువైన సలహాలు, సూచనలు అందించాలని గ్రామ పంచాయతీ యంత్రాంగం పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో పారదర్శకతను పెంచేందుకు నిర్వహించే ఈ సభకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, యువత అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# అందరి కోసం.. ఓ యంగ్ సైంటిస్ట్!

ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి.గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే.. హైదరాబాద్‌లోనివైద్య విద్యార్థులకు తాను తెలుసుకున్న విషయాలను బోధిస్తున్నది. ఆ సేవలకు గానుఇటీవల ఢిల్లీ ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా యంగ్ సైంటిస్ట్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ కర్పూరం గోవతి నిఖిల తన ప్రయాణాన్ని 'జిందగీ'తో పంచుకున్నదిలాఆడపిల్లలను గౌరవంగా చూసే వృత్తిలోనే స్థిరపడాలని చిన్నప్పటి నుంచీ ఉండేది. అంతటి గౌరవం వైద్యులకే దక్కుతుంది. డాక్టరు కనిపిస్తే జనం చేతులెత్తి మొక్కుతారు. మా తాతయ్య కూడా 'నువ్వు డాక్టర్



కావాలి. నేను నీకు తలుపు తీయాలి%ొా%' అని ఎప్పుడూ చెప్పేవారు. డాక్టర్ అయితే లేనివాళ్లకు సాయపడవచ్చనీ అనేవారు. అలా నా మనసులో వైద్యవృత్తి మీద గొప్ప భావన ఏర్పడింది. అయితే, ఎంబీబీఎస్ చదవడం కష్టమని నా తల్లిదండ్రుల అభిప్రాయం. నాకేమో మెడికల్ ఫీల్డ్‌కు రావాలని కోరిక. అందుకే, ఎలాగోలా ఇంట్లో వాళ్లను ఒప్పించి ఉస్మానియా యూనివర్సిటీలో ఆడియాలజీ కోర్సులో చేరాను.



అక్కడే పీజీ కూడా పూర్తి చేశాను. వెంటనే, మేదాంత హాస్పిటల్స్ నుంచి ఫోన్ వచ్చింది. మన దేశంలో ఎయిమ్స్ తర్వాత అంతపెద్ద దవాఖాన అదే. ఉద్యోగమే కాదు, రీసెర్చ్ చేసేందుకు కూడా ఎన్నో అవకాశాలు ఉంటాయి. కానీ అది ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌లో ఉంది. అంత దూరమంటే ఇంట్లో ఒప్పుకోరని భయం. అందుకే, ఢిల్లీ చూద్దామన్నట్టు అమ్మమ్మను తీసుకొని వెళ్లాను. అక్కడికి వెళ్లాక ఆ వాతావరణం నాకెంతో నచ్చింది. దాంతో, అమ్మానాన్నలను ఒప్పించి చేరిపోయాను.

## ఆరువేల మందికి సేవ..

మేదాంత నా కెరీర్‌ను మలుపు తిప్పింది. రకరకాల సమస్యలతో పేషెంట్లు వచ్చేవారు. ముక్కులో నుంచి ఆహార పైపులు వేసుకున్న వాళ్లూ కనిపించేవారు. వాళ్లలో చాలామంది డిస్‌ఫేజియా అనే సమస్యతో బాధపడుతున్నారని అక్కడికి వెళ్లాకే తెలిసింది. డిస్‌ఫేజియా అంటే మింగడంలో ఇబ్బంది. నరాల సమస్యలు ఉన్నవాళ్లు, హృద్రోగులు, క్యాన్సర్ పేషెంట్లుఇలా చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొంటారు. ఇలాంటి ఇబ్బందినే తన చివరి దశలో తాతయ్య కూడా అను భవించారు. పక్షవాతం వచ్చాక ఆహారాన్ని మింగలేకపోయేవారు. ఇలాగే పైపు వేయాల్సి వచ్చింది. మేదాంతలోనూ అలాంటి వాళ్లు కనిపించేసరికి సమస్య మూలాలు తెలుసుకోవాలనే ఆత్రుత పెరిగింది. సంబంధిత కోర్సు చేశాను. తాతయ్యలాంటి చాలా మందికి సేవ చేసే అవకాశం వచ్చింది.

ఆ బాధ్యతలకు న్యాయం చేస్తూనే.. డిస్‌ఫేజియాకు సంబంధించి 35 దాకా పరిశోధన పత్రాలు సమర్పించాను. అవన్నీ వివిధ వైద్య పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఈ రీసెర్చ్ చేసే క్రమంలో పరిచయాలూ పెరిగాయి. వాటిని సమర్థంగా ఉపయోగించుకుని నలుగురికీ సాయం చేయాలనే ఆశయంతో గోవతి హెల్త్‌కేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశాను. కొవిడ్ సమయంలో ఎన్నో ఆసుపత్రులకు ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లు అందించాను. నాన్న సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో రేషన్ డీలర్ కావడంతో, ఆ సర్కిల్ మొత్తంలోని డీలర్లకు కొవిడ్ కిట్స్ అందించాను. మిత్రుల సాయంతో వంద దాకా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించాను. గుండె, మోకాళ్ల చికిత్సలకు, ప్లాస్టిక్ సర్జరీలకు సాయం చేశాను. మా నాన్న దగ్గరికి వచ్చేవాళ్లంతా పేదలు కాబట్టి, వాళ్ల అవసరాలను బట్టి రకరకాల హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాను. మొత్తంగా నా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికి ఆరువేల మందికి పైగా సేవలందించాను.


## అదే నా ఆశ

సెలవులకు ఇంటికొచ్చిన ప్రతిసారీ నేను మేదాంతలో నేర్చుకున్న వివిధ అంశాలను హైదరాబాద్‌లోని మెడికల్ స్టూడెంట్స్‌కు బోధిస్తుంటాను. ఉస్మానియా కాలేజీ, హెలెన్ కెల్లర్, స్వీకార్ ఉపకార్, ఏవైజేఎన్ఐహెచ్‌హెచ్‌లాంటి ఇన్‌స్టిట్యూట్స్ ఇందులో ఉన్నాయి. డిస్‌ఫేజియా చికిత్సలో ఏ వైపు నుంచి ఏ అవసరం ఉన్నా ఫోన్‌లో అందుబాటులో ఉంటాను. నాదైన రంగంలో ప్రతిభ కనబరిచినందుకు యంగెస్ట్ రీసెర్చర్ ఇన్ డిస్‌ఫేజియాగా ఇన్‌ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నాకు చోటు దక్కింది. ఢిల్లీకి చెందిన ఎన్జీవోలు ఇచ్చే భారత గౌరవ రత్న అవార్డు, యంగ్ సైంటిస్ట్ అవార్డు సహా చాలా పురస్కారాలు అందుకున్నాను. మన రాష్ట్రంలో డిస్‌ఫేజియాకు సంబంధించి ఒక ప్రభుత్వ విభాగం పెడితే.. దాని ద్వారా రోగులకు సేవలందించాలని నా ఆశ. దానివల్ల మరింత మందికి నా పరిశోధన ఫలితాలు అందుతాయి. అదే కనుక సాధ్య మైతే, నాకు దక్కిన అతి పెద్ద పురస్కారంగా దాన్ని భావిస్తాను. అంతకు మించిన ఆత్మసంతృప్తి ఉండదు.

# నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ వచ్చేస్తున్నాయ్!

## ట్రూక్ క్లారిటీ

హెడ్‌ఫోన్లు పెట్టుకుని పాటలు విన్నా, కాల్స్ మాట్లాడినా మనకు కావలసింది శబ్దంలో స్పష్టత. అది ఎంత బాగా ఉంటే మనం అంత హాయిగా ఎంజాయ్ చేయగలం. ఎలక్ట్రానిక్ సంస్థ ట్రూక్, 'క్లారిటీ 5' పేరుతో ఇటీవల ఒక హెడ్‌సెట్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చింది. మన మాటలు అత్యంత స్పష్టంగా వినిపించడం ఇందులోని ప్రత్యేకత. వీటిలో ఉండే సిక్స్ మైక్స్ ఎన్విరాన్‌మెంటల్ నాయిస్ కాన్సిలేషన్ టెక్నాలజీ చుట్టుపక్కల ఉన్న శబ్దాలు వినిపించకుండా మన మాట మాత్రమే వినిపించేలా చేస్తుంది. అవతలి గొంతునూ స్పష్టంగా వినగలిగేలా పని చేస్తుంది. దీనిలోని బ్లూటూత్ సాయంతో ఫోన్‌తో పాటు ట్యాబ్ లేదా కంప్యూటర్‌కు కూడా ఒకేసారి కనెక్ట్ అవ్వచ్చు. అంటే మనం ల్యాప్‌టాప్‌లో సినిమా చూస్తున్నాం. మరోవైపు కాల్ వచ్చింది. వెంటనే సినిమా ఆపి కాల్ మాట్లాడొచ్చన్నమాట. ఒకసారి చార్జింగ్ పెడితే పది గంటల పాటు పనిచేస్తుంది. ధర 1,499 రూపాయలు.




## షేర్వాణీ కొత్తగా

పండగలూ, ప్రత్యేక సందర్భాల కోసం ఆడపిల్లలకు బోలెడు డ్రెస్సులుంటాయి. లాంగ్ గౌన్లు గాగ్రాల నుంచి లంగావోణీ చీరల దాకా సందడి చేసే దుస్తులెన్నో వరసకడతాయి. కానీ కాస్త పెద్ద వేడుకకు కొత్తగా వేసుకోవాలంటే అబ్బాయిలకు అసలైన ఆప్షన్ షేర్వాణీ ఒక్కటే. దానికి కాస్త వెరైటీ జోడిస్తే ఎప్పుడూ వేసుకునే డ్రెస్సే కదా అనిపించదు. అందుకే జేడ్ బై ఎంకే సంస్థ 'ఆయాజ్ కోట్' పేరిట టూ పీస్ షేర్వాణీని రూపొందించింది. కుర్తీపై కోటు ఉన్నట్టుగా విభిన్నంగా కనిపించే దీనికి అడుగున కోటుకన్నా భిన్నమైన అస్తరును వేశారు. లోపలి, బయటి చొక్కాలకు ప్రత్యేకంగా కనిపించేలా పైపింగ్ చేశారు. దీనికి తెలుపు రంగు స్లిమ్‌ఫిట్ ప్యాంటు జోడించారు. మొత్తంగా చూడగానే ఫ్యాషనబుల్‌గా, విభిన్నంగా కనిపించే ఈ షేర్వాణీ సెట్ ధర రూ.96,400. ద్వారా కొనుగోలు చేయొచ్చు.

## డ్రోన్.. నీళ్ల అడుగున!

పక్షిలా గాలిలో విహరిస్తూ ఫొటోలూ, వీడియోలూ తీసే డ్రోన్‌లనే మనం చూశాం. కానీ నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ ఇప్పుడు వస్తున్నాయి. 'ఓషన్‌ఐ' పేరుతో యు కేన్ రోబోటిక్స్ సంస్థ రూపొందించిన డ్రోన్ అలాంటిదే. మహా సముద్రపు నీటి ఒత్తిడిని సైతం తట్టుకునే దీనికి 4కె రిజల్యూషన్ కెమెరాతో పాటు, హై, లో బీమ్‌ల ఎల్ఈడీ లైట్లు ఉంటాయి. దీనివల్ల సముద్రపులో లోతుల్లోమసకగా ఉండే చోట్లా వీడియోలు, ఫొటోలు తీయగలదు. 100 మీటర్ల లోతు వరకూ వెళ్లి, డైవర్లు కూడా చేరుకోలేని ప్రాంతాలను చూపించగలదు. 360 డిగ్రీల కోణంలో ఎటు కావాలంటే అటు తిరుగుతుంది. జాయ్ స్టిక్‌లాంటి రిమోట్ సాయంతో నియంత్రించవచ్చు. ఆ దృశ్యాలన్నీ ఫోన్ ద్వారా చూడొచ్చు. ఒకసారి చార్జింగ్ పెడితే అరగంట పాటు పనిచేస్తుంది. ఇందులో 64 జీబీ మెమరీ ఉంటుంది. దీనికి ఉండే చిన్ని చేతుల్లాంటి అమరిక సాయంతో చిన్నా చితకా వస్తువులను, లేదా అక్కడి నీళ్లను పైకి తీసుకురాగలిగే అవకాశం ఉంది. ధర రూ.4.6 లక్షలు. %ఎశీబఝుఅతీశీవశీఱఎం.ఆశీఎ% ద్వారా ఖరీదు చేయవచ్చు.







## లూయిా విటోన్ నగ

ప్రముఖ ఫ్రెంచి లగ్జరీ ఫ్యాషన్ సంస్థ లూయిా విటోన్ తనదైన శైలిలో నగలనూ తయారు చేస్తున్నది. ఇటీవల ఈ బ్రాండ్ నుంచి 'గ్రేస్' పేరిట విభిన్నమైన డిజైన్‌తో ఒక వజ్రాల నెక్లెస్ మార్కెట్లోకి వచ్చింది. బుగాటీ కట్‌గా పిలిచే ఒక ప్రత్యేకమైన కటింగ్ పద్ధతిని దీనిలోని వజ్రాలను మలిచేందుకు వాడారు. గ్రీకు కథల్లో కనిపించే ఫొనిక్స్ పక్షిని పోలిన ఆకృతిలో ఈ నెక్లెస్‌ను రూపొందించారు. మెడలో అందంగా అమరేలా, రెండు 'వి' అక్షరాల కలయికగా దీన్ని డిజైన్ చేశారు. గొలుసులోని డిటాచబుల్ పెండెంట్ తయారీకి తూర్పు ఆఫ్రికా గనుల్లో లభ్యమైన 65 క్యారెట్ల పచ్చను ఉపయోగించారు. అపార నైపుణ్యం కలిగిన శ్రామికులు రెండువేల గంటల పాటు కష్టపడితేనే ఈ గొలుసు తయారవుతుంది. మరిన్ని వివరాలకు లో వెళ్లాలి.



# పైరవీలకే పరిమితమైన ఏఐటీయూసీ

కాంగ్రెస్ పార్టీని, ఐఎన్టీయూసీ ని విమర్శించడం సిగ్గుచేటు



**మందమర్రి, మార్చి 22 అక్షర కలం ప్రతినిధి:**

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘంగా గెలిచిన ఏఐటియుసి కార్మిక సమస్యలు పరిష్కరించడం చేతకాక సమస్యలపై పోరాటం చేయలేక, కాంగ్రెస్ పార్టీని, ఐఎన్టియుసి ని విమర్శించడం సిగ్గుచేటు అని సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంపెల్లి సమ్మయ్య మాట్లాడుతూ, సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు దాటిన, గెలిచిన ఎర్ర జెండా సంఘమైన ఏఐటియుసి కార్మికుల డిమాండ్లను నెరవేర్చలేదని, ఉపయోగకర ఒప్పందం ఏ ఒక్కటి చేయలేదని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచి యాజమాన్యంతో స్ట్రక్చరల్ సమావేశంలో సమస్యలపై చర్చలు జరపకుండా, సమస్యలపై యాజమాన్యాన్ని నిలదీయకుండా, సమావేశాలు బహిష్కరించి కార్మికుల వద్దకు వచ్చి, సమావేశంలో పాల్గొనలేదంటూ, చావచచ్చిన మాటలు మాట్లాడుతూ, కార్మికులను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీపై, ఐఎన్టియుసి లపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ, నిందలు వేయడం శోచనీయమని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పొత్తుతో గెలిచిన సిపిఐ ఏకైక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నిత్యం సింగరేణి, సిఎండి కార్యాలయాలలోనే ఉంటూ, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్లు బట్టు విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ల చుట్టు ప్రదక్షిణలు చేస్తూ, పైరవీలకే పరిమితమై, కార్మికుల హక్కులను మరిచి, కాంగ్రెస్ పైన విమర్శలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ పాలనలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణిని దోచుకుంటున్న ఏనాడు సిపిఐ నేతలు ప్రశ్నించకుండా, సింగరేణి పరిరక్షణకు పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. ఐఎన్టియుసి కృషితో కాంగ్రెస్ పార్టీ సింగరేణిలో డిపెండెంట్ ల వయస్సు 40 సంవత్సరాలకు పెంచడం జరిగిందని నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తికి సిద్ధం చేయడం జరిగిందని గుర్తు చేశారు. గుర్తింపు సంఘంగా ఓడినా, ఐఎన్టియుసి నిత్యం కార్మికుల పక్షాన ఉంటూ, కార్మిక సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని స్పష్టం చేశారు. గత ఎనిమిది నెలలుగా సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించకపోతే యాజమాన్యాన్ని నిలదీయకుండా, పోరాటాలు చేయకుండా, కాంగ్రెస్, ఐఎన్టీయూసీ లను విమర్శించడం తగదన్నారు. ఏఐటియుసి నేతలు తమ వైఫల్యాన్ని అంగీకరిస్తే, ఐఎన్టియుసి కార్మికుల హక్కుల సాధన కోసం ముందుండి పోరాడుతుందని తెలిపారు. అనంతరం యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ హయాంలో టీబీజీకేఎస్ సింగరేణిలో ఎన్నికలు నిర్వహించకుండా గుర్తింపుకు సంఘంగా కొనసాగగా, ఏఐటియుసి సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘంగా అనైతిక పొత్తుతో గెలిచి, డిసెంబర్ 23 నాటికి రెండు సంవత్సరాల కాలపరిమితి పూర్తయిన, తాము ధృవీకరణ పత్రం ఆలస్యంగా తీసుకున్నామని, యాజమాన్యానికి తొత్తుగా మారి, కార్మికులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. ఏఐటియుసి హయాంలో కార్మిక హక్కులు సాధించినవి శూన్యమని ఎద్దేవా చేశారు. ఏరియాలో క్వార్టర్ ల కేటాయింపులో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. కార్మికులు విధులు నిర్వహించేందుకు సరైన పనిముట్లు లేవని, కార్మికులపై పనిభారం మోపుతున్న ప్రశ్నించే నాథుడే లేడని ఆరోపించారు. గుర్తింపు సంఘం నాయకులు యాజమాన్యానికి కొమ్ము కాస్తూ పైరవీలకే పరిమితమయ్యారని, కార్మికుల సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వై సత్యనారాయణ, కేంద్ర కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, ఏరియా కార్యదర్శి పి ఓదేలు, నాయకులు బి సదయ్య, కే తిరుపతి, ఎన్ సాంబయ్య, పైడిపల్లి శ్రీకాంత్, కే బాబు, కొమురయ్య, రాములు, కిషోర్ లు పాల్గొన్నారు.

# సీకే గార్డెన్‌లో అశోక్ వర్ధంతి




**ఉప్పల్, మార్చి 22 (అక్షర కలం):**

సిటకోర్ అశోక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నాచారంలోని సీకే గార్డెన్‌లో ఆదివారం స్మారక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉటుకురి కుమార్ గౌడ్, దర్శన్ గౌడ్, లద్ద భాను మాదిగ తదితరులు మాట్లాడుతూ అశోక్ సేవలను స్మరించుకుని, ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.

# మరియమ్మకు నివాళులర్పించిన మాజీ ఉపసర్పంచ్ కాసాల జనార్దన్ రెడ్డి

**అక్షరకలం, చండూరు**

గుండ్రపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తీగల సుభాష్ తల్లి మరియమ్మ అకాల మరణం చెందారు.



ఈ విషయం తెలుసుకున్న ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాసాల జనార్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం సుభాష్ కుటుంబాన్ని పరామర్శించి మరియమ్మకు నివాళులర్పించారు. అనంతరం ఆయన పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్

## రాష్ట్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సవరించాలి..సిపిఎం డిమాండ్

**అక్షర కలం/ కారేపల్లి:**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తోంది ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను దగా చేసింది 2026,27 సంవత్సరానికి అసెంబ్లీలో మూడోసారి ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ 3,24,233 లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్లో శాఖల వారి కేటాయింపులు చూస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంకెల గారడి తప్ప ప్రజా సంక్షేమానికి ఏమాత్రం చిత్తశుద్ధి కనిపించట్లేదు సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు,ఆదివారం కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు 6 గ్యారెంటీలు 420 హామీల అమలకు 50 వేల 713 కోట్ల రూపాయలు ఏమాత్రం సరిపోయేది కాదు తక్షణమే బడ్జెట్ నిసవరించాలని ఆయన అన్నారు.వృద్ధులకు వితంతువులు 4000 పెన్షన్,వికలాంగుల 6000 వేల పెన్షన్ మహిళలకు 2500. భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏడాదికి 12,000 ఊసే లేదు,ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పలేదు వ్యవసాయ రంగానికి కేటాయించిన 23 వేల179 కోట్ల రూపాయలు కేటాయింపు చూస్తా ఉంటే వ్యవసాయ రంగంపై ప్రభుత్వానికి ఉన్నశ్రద్ధ తెలుస్తుంది మానవ అభివృద్ధికి దేశ అభివృద్ధి కి ఎంతో అవసరమైన విద్యారంగ అభివృద్ధికి కేటాయింపు నామ మాత్రమే ప్రభుత్వం విద్య రంగాన్ని కాపాడాల్సిన వారే బడ్జెట్ కేటాయింపు చూస్తుంటే ప్రైవేటు విద్య ప్రోత్సాహం వైపే మొగ్గు చూపుతుంది తీరు తెలుస్తుంది,అధికారంలోకొస్తే సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పింది తీరా ఇప్పుడు చూస్తే, 67,000 ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారు అవి కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలే ఉన్నాయి అన్ని కలిపి,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినకా విచ్చినవి కేవలం 20 వేల ఉద్యోగాలు మాత్రమే,ప్రజలు అత్యధికంగా అనారోగ్యాశీ సమస్యలు ఎదుర్కొంటున్నారు, ప్రాధాన్యత కలిగిన వైద్య రంగానికి 13,679 కోట్ల రూపాయలు,పేదల వైద్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ చూపిస్తుంది,బడ్జెట్లో లక్షలాది కార్మికులు ఉన్న రాష్ట్రంలో 998 కోట్ల కేటాయించటం కార్మిక సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపు లేదు అంటానికి ఇంతకంటే నిదర్శనం ఏముంది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మూడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశామని చెప్తుంది ప్రాజెక్టులు.పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా సంక్షేపదకాలు సక్రమంగా అమలు చేయకుండా అప్పు చేసిన డబ్బు దేనికి ఖర్చు పెట్టారో కూడా తెలియటం లేదు ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో శాఖల వారి కేటాయింపులుచూస్తే ఉత్పత్తి రంగానికి నిధులు తగ్గిస్తూ ప్రాధాన్యత లేని రంగానికి నిధులు కేటాయించి కమిషన్ల కోసం దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకొని విధంగ ఉంది సంక్షేమానికి కోతపెట్టి బడ్జెట్ అంకెల్లో సూపిస్తూ ప్రజలను గారడి చేస్తున్నారు.గత బడ్జెట్ కేటాయింపులు కూడా అక్రమంగా ఖర్చులు చెయ్యలేదు,ఉపాధి హామీ పనులకు కేంద్రం తెచ్చిన వి బి జి రామ్ జి కొత్త స్కీం ప్రకారం కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం నిధులు కేటాయించాలని నిబంధన విధించింది,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామీణ పేదలతో పాటు పట్టణ ప్రాంత ప్రజలకు కూడా 150 రోజులు పని కల్పిస్తామని రోజు కూలి 400 చెల్లిస్తామని హామీ ఇచ్చింది బడ్జెట్లో దాని ఊసు లేదు పేదలకు ఉపాధి పని దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది,కళ్యాణ లక్ష్మి తులం బంగారం,విద్యార్థినులకు స్కూటీలు,ఉద్యోగ అవకాశం నిరుద్యోగులకి భృతి, రైతు రుణమాఫీ అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే వంటివి అమలు వైపుగా ఏం కనిపించట్లేదు కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలం వెళ్ళబుచుతూ మోసం చేస్తూ వస్తుంది రైతు భరోసా,దళిత గిరిజన వెనకబడిన తరగతుల సంక్షేమ నిధుల్లో కూడా కోత పెడుతుంది,ఇది కోతల బడ్జెట్,కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక బడ్జెట్,అన్ని వర్గాల ప్రజలను విస్మరించిన బడ్జెట్ పునసమీక్షించి ప్రాధాన్యత రంగాలకు బడ్జెట్ను పెంచేలా ప్రస్తుత బడ్జెట్ సవరించాలని ఆయన డిమాండ్ చేశారు సమావేశంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు.భానోత్ బన్సీలాల్.దాసరి మల్లయ్య. తేజావత్ చందర్.దాసరి సైదులు తదితరులు పాల్గొన్నారు

# చండూర్ మున్సిపాలిటీలో గొడవలను ప్రోత్సహిస్తే సహించేది లేదు -బిజెపి

**అక్షరకలం, చండూరు**



ఆదివారం రోజు చండూరు మున్సిపాలిటీలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఒక్క వార్డులో మాత్రమే డిపాజిట్ వచ్చిందని కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ పార్టీ పొత్తు పెట్టుకొని 7 సీట్లను గెలుచుకుంటే బిజెపి పార్టీ మాత్రం ఎలాంటి పొత్తులు లేకుండా 4 సీట్లలో 2 వ స్థానంలో ఉన్నదని గత పార్లమెంట్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు ఎలాంటి డబ్బులకు , మద్యానికి లొంగకుండా బిజెపికి అత్యధిక ఓట్లు వేశారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు గొడవలని ప్రోత్సహిస్తున్నారని కావాలని పథకం ప్రకారమే బిజెపి కార్యకర్తలపై దాడి చేసారని అన్నారు. ఈ గొడవను జాతరలో జరిగినదని మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదన్నారు. చండూర్ మునిపాలిటీలో భారతీయ జనతా పార్టీ రోజురోజుకు ఎదుగుతున్నదని తట్టుకోలేక బిజెపి కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారన్నారు. కాంగ్రెస్ నాయకులు మా బిజెపి నాయకులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి విమర్శించే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలని రోజుకు ఒక పార్టీ మారే మీరూ మా నాయకులను విమర్శిస్తే ఇక్కడ ఎవరు కూడా ఊరుకోరని అన్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే కంటి ఆపరేషన్లో మొదటగా కాంగ్రెస్ నాయకులు చికిత్స చేసుకొని చూస్తే సిసి కెమెరాలలో నిజాలు ఏంటో తెలుస్తాయన్నారు.ఈ సందర్భంగా మాజీ పట్టణ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి మాట్లాడుతూ చండూరులో గత వారం రోజుల క్రితం జరిగిన గొడవను ఎవరు ప్రోత్సహిస్తున్నారో ప్రజలకు తెలుసని, జరిగిన ఈదాడిని బిజెపి పార్టీ ఖండిస్తుందన్నారు. జరిగిన ఈ గొడవలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు 4 గురు మాత్రమే ఉన్నారని చెబుతున్నారని మరి బి ఆర్ ఎస్ పార్టీ వారు 12 మంది అక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. పక్కా పథకం ప్రకారమే మద్యం సేవించి బిజెపి కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారన్నారు. బిజెపి కార్యకర్తలు టీ తాగడానికి వచ్చి కూర్చుంటే కాంగ్రెస్ పార్టీ వారు 20 మందికి పైగా వచ్చి దాడి చేసారని అన్నారు. అసలు చండూర్ పట్టణంలో ఇసుక మాఫియాకు మూల కారణం కాంగ్రెస్ నాయకులని అన్నారు. బిజెపి పార్టీ మునుగోడు ఇంచార్జ్ గంగిడి మనోహర్ రెడ్డిపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అల్లరి మూకలను ప్రోత్సహించి గొడవలు సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నమ్మి ఓట్లేసిన ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, అనవసరపు గొడవలపై కాకుండా అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు బొడ ఆంజనేయులు మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు చేసిన అసత్య ఆరోపణలు ఖండిస్తున్నామని, జరిగిన గొడవకు సూత్రధారులు ఎవరో తేల్చాలన్నారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ నాయకులు దోటి కిరణ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేశారనే కక్షతో నాపై దాడి చేయడం అన్యాయమన్నారు.ఈ సమావేశంలో బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సోమ నర్సింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, బూతరాజు శ్రీహరి, జిల్లా నాయకులు వరికుప్పల గిరి , యువ మోర్చా నాయకులు పేర్ల గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సోమ శంకర్ , బి.జె.వై.ఎం మునుగోడు అసెంబ్లీ కో కన్వీనర్ మాదగోని స్వామి, పట్టణ నాయకులు తడకమల్ల శ్రీధర్, సామ వెంకట్ రెడ్డి, దోటి శివ , బూతరాజు వేణు , వేముల పవన్ , నవీన్ , నరేష్ ,గణేష్ ,సాయి ,శ్రవణ్,రామకృష్ణ , రాజు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ సౌందర్యాన్ని పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

**పట్టణంలో మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు భూమి పూజ**

**మందమర్రి, మార్చి 22 అక్షర కలం ప్రతినిధి:**

పట్టణాలలో పర్యావరణ సౌందర్యాన్ని పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. పట్టణంలోని ఊరు మందమర్రి చెరువు పరిధిలో మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణలో భాగంగా భారత్ అమృత్ స్కీం పథకం కింద 2 కోట్ల 31 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన ముందడుగు పడిందని తెలిపారు. పట్టణాల్లో పర్యావరణ సౌందర్యాన్ని పెంపొందించడం తోపాటు ప్రజలకు విశ్రాంతి, వినోదం కల్పించే ప్రదేశాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి వలన స్థానిక ప్రజలకు ఉదయం, సాయంత్రం వేళల్లో నడక వ్యాయామం, విశ్రాంతి కోసం మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.



ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరింత విస్తృతపరచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, ప్రజా ఆరోగ్య శాఖ సబ్ డివిజన్ మంచిర్యాల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్, అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్, పర్యావరణ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, డేటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాం బాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, మెప్మా విభాగం రిసోర్స్ పర్సన్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు అన్యాయం

## బడ్జెట్ ప్రతులు దహనం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 22:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు ఆరోపించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తాలో సంఘం ఆద్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి, తీరా అధికారం చేపట్టి రెండున్నర



సంవత్సరాలు అవుతున్న బీసీల జనాభా ప్రతిపాదికన బడ్జెట్ కేటాయించిన సందర్భంగా లేకపోవడం అంటే ఇది బీసీలపై వివక్షగా భావిస్తున్నామని తెలిపారు. బడ్జెట్ సమావేశాల కంటే ముందే బీసీలకు 50 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడం బాధాకరమన్నారు. మొదటి బడ్జెట్ సమావేశాల్లో 20 వేల కోట్ల బడ్జెట్ కేటాయించవలసిన స్థానంలో తొమ్మిది వేల కోట్లు, రెండవ బడ్జెట్ సమావేశాల్లో 11 వేల కోట్లు, మొన్నటి సమావేశంలో 12,511 కోట్లు మాత్రమే అని, 56 శాతం బీసీ జనాభా ఉంటే బీసీలకు కేటాయించింది నామమాత్రమే అని విమర్శించారు. ఇవి ఈ రాష్ట్రంలో ఉన్న బీసీలకు బిస్కెట్లకు సైతం సరిపోవు అని, బీసీల ఆర్థిక అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ పై పునర్ సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ అంశాన్ని బీసీ సమాజం దృష్టికి తీసుకువెళ్లి, కాంగ్రెస్ పార్టీని బీసీ సమాజం ముందు ఎండగట్టి దోషిగా నిలబెడతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు వేముల అశోక్, రామగిరి రాజన్న చారి, మహిళా నాయకురాలు పేరం అలేఖ్య, కొట్టే నటేశ్వర్, మంచెర్ల సదానందం, చంద్రగిరి చంద్రమౌళి లు పాల్గొన్నారు.



# మరికల్ రిషి హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా "వెల్ బేబీ షో" -- ఆరోగ్య అవగాహనకు కొత్త దారులు






(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,22)

మరికల్‌లోని రిషి హై స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన "వెల్ బేబీ షో" కార్యక్రమం ఘనంగా జరిగింది. చిన్నారుల ఆరోగ్యం, అభివృద్ధి మరియు తల్లిదండ్రులలో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్‌కు చెందిన రవి చిల్డ్రన్స్ వైద్య బృందం పాల్గొని చిన్నారుల ఎత్తు, బరువు తదితర అంశాలను పరీక్షిస్తూ ప్రత్యేక హెల్త్ క్యాంపును నిర్వహించారు. తల్లిదండ్రులకు పిల్లల పెరుగుదల, పోషణ, ఆరోగ్య సంరక్షణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. చిన్నారుల కోసం ఆక్టివిటీ ఆధారిత గేమ్స్ నిర్వహించగా, పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో "ఓరల్ చాంపియన్" గా ఎంపికైన విజేతకు రూ.5000 నగదు బహుమతి అందజేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో రిషి హై స్కూల్ ప్రిన్సిపల్ సుజిష్ గారు, కరెస్పాండెంట్ రమేష్ శెట్టి గారు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి గారు, రవి చిల్డ్రన్స్ నిర్వాహకులు డాక్టర్ వంశీ గారు మరియు వారి వైద్య బృందం పాల్గొని చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మరికల్ శ్రీనివాసులు సార్ గారు, అనిత మేడం గారు పాల్గొని పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులు అందజేసి అభినందించారు. అదేవిధంగా రిషి హై స్కూల్ ఉపాధ్యాయులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా నిర్వహించారు. ఈ "వెల్ బేబీ షో" కార్యక్రమం ద్వారా చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రుల్లో అవగాహన పెరిగిందని, ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ముదిరాజ్ ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం



సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

ఆదివారం సంగారెడ్డి లోని ముదిరాజ్ సంఘ భవనంలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ముదిరాజ్ ప్రజాప్రతినిధులలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ తో పాటు కౌన్సిలర్లు సర్పంచ్ లకు ఘనంగా సన్మానం చేశారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు మాట్లాడుతూ.. ముదిరాజ్ లు రాజకీయంగా మరింత ఎదగాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు గెలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పోతిరెడ్డిపల్లి లో ముదిరాజ్ సంఘ భవనం కోసం కృషి చేద్దామని చెప్పారు. అనంతరం సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అంజమ్మ తో పాటు కౌన్సిలర్లు సర్పంచ్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెర్పోల్ సర్పంచ్ సతీష్, 28వ వార్డ్ కౌన్సిలర్ సంగీత మహేష్,గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్, అధ్యక్షుడు జనార్దన్, ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, కోశాధికారి ప్రభాకర్, నాయకులు కోట్లపూర్ శ్రీనివాస్, పూజారి ప్రభాకర్, తిరుమల్, సాయి బాషా, సుగుణాకర్, పాల్గొన్నారు.

# ఇంద్రకరన్ లో నాయక్ వాడి కిష్టయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్

## పాల్గొన్న 17 టీంలు ఫైనల్ లో గెలిచిన ఓజీ టీం

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

కంది మండలం ఇంద్రకరణ్ గ్రామంలో నాయక్ వాడి కిష్టయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ అద్భుతంగా జరిగింది. నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ క్రికెట్ టోర్నమెంట్లో 17 టీంలు పాల్గొన్నారు. ఆదివారం నిర్వహించిన ఫైనల్ లో అంబేద్కర్ టీమ్ పై ఓ జి టీం ఘనవిజయం సాధించింది. ఫైనల్ విజేతలకు సర్పంచ్ శంకరి రాజు ఉపసర్పంచ్ కొన్యాల రాజేంధర్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించిన నాయక్ వాడి వెంకట్ మాట్లాడుతూ ఇది మా నాన్న జ్ఞాపకార్థం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీకృష్ణ, వార్డ్ మెంబర్లు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నీటిని వృథా చేయొద్దు..






ఎల్లారెడ్డి, మార్చి -22(అక్షర కలం )

నీటిని పొదుపుగా వాడుకోవాలని మిషన్ భగీరథ ఈఈ రమేష్, స్వప్నలు అన్నారు. ఎల్లారెడ్డి మండలంలోని అజామాబాద్ గ్రామంలో ప్రపంచ జల దినోత్సవాన్ని నిర్వహించారు. 99 రోజుల ప్రజా పాలన... ప్రగతి ప్రణాళికలో భాగంగా హర్ ఘర్ జల్ అనే కార్యక్రమం కింద ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా జరుగుతున్న అనే జల్ మహోత్సవం కార్యక్రమం సర్పంచ్ కుమ్మరి మానస ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు రైతంగానికి నష్టాలను మిగిల్చాయని, సకాలంలో వర్షాలు కురవక పంటలకు నీరందక ఎండిపోతున్నాయని తెలిపారు. నీరు దొరకక ప్రజల గొంతులు ఎండిపోతున్నాయని, అందుకు ప్రతి ఒక్కరూ నీటిని సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యం 2030 నాటికి అందరికీ నీరు, పారిశుధ్యం అనే ఆలోచనకు మద్దతు ఇవ్వడం లక్ష్యాన్ని చేరుకోవడం, సహాయపడటంలో కీలకపాత్ర పోషించాలన్నారు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నీటి కొరతతో ప్రజలు అలమటిస్తున్నారని తెలిపారు. భూమిపై మానవుడు సుభిక్షంగా సురక్షితంగా మనుగడ సాగించాలంటే నీటి పరిరక్షణకు చిన్నప్పటినుంచే బాధ్యత వహించాలని సూచించారు. ఈ సందర్భంగా త్రాగునీటి సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. మిషన్ భగీరథ శాఖ ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీటి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేయబడింది. అలాగే గ్రామ పరిధిలో పీడబ్ల్యూఎస్ మోటార్ల ద్వారా సరఫరా అవుతున్న బోర్లకు పరీక్షలు నిర్వహించి, నీటి నాణ్యతను పరిశీలించబడింది. గ్రామ ప్రజలను ఆకర్షించేందుకు త్రాగునీటి ఓహెచ్ ఎస్ఆర్ ప్రాంగణం వద్ద రంగవల్లి (ముగ్గులు) కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ రమేష్, స్వప్న, డీఈఈఎస్ ప్రవీణ్ రెడ్డి, సాధన్ కుమార్, ఎంపీడీఓ ప్రకాష్, సర్పంచ్ మానస, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూభాధితుల కోసం బిజెపి యుద్ధం

## పేదల ఇళ్లను కూల్చి అన్యాయం చేసిన కాంగ్రెస్ ముగ్గురు మంత్రులు భూబకాసురులే -- వాసుదేవరావు ధీటైన విమర్శలు





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన భూభాధితుల సమస్యపై బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు తీవ్రంగా స్పందించారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేస్తూ, ఈరోజు తన నివాసంలో నిర్వహించిన కీలక సమావేశంలో స్పష్టమైన హామీ ఇచ్చారు. సమావేశానికి హాజరైన బాధితులు తమ సమస్యలను నేరుగా వాసుదేవ రావు దృష్టికి తీసుకెళ్లారు. వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేతను దేవకి వాసుదేవరావు ఘాటుగా ఖండించారు. కొద్దిమందికి మాత్రమే ఇళ్లు కేటాయించి మిగతా అర్హులను పక్కనపెట్టడం అన్యాయమని మండిపడ్డారు. ఎక్కడైతే ఇళ్లు కూల్చారో అక్కడే తిరిగి ఇళ్లు కట్టించే వరకు బిజెపి పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో భూముల కబ్జాల అంశంపై కూడా ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. వందల కోట్ల విలువైన భూములను పెద్దలు ఆక్రమించుకుంటుండగా, గూడు లేని పేదలపై కఠిన వ్యవహరించడం అమానుషమని అన్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైందని, భూభాధితులకు న్యాయం జరిగే వరకు అన్ని మార్గాల్లో పోరాటం కొనసాగుతుందని తెలిపారు. పేదలకు న్యాయం చేయడంలో ఎలాంటి రాజీ ఉండదని ఇంకా ఇళ్లు రాని భూభాధితుల వివరాలను సమగ్రంగా సేకరించి, అవసరమైతే న్యాయపరమైన పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. సమావేశంలో భూభాధితుల సమస్యలపై విస్తృతంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కబ్జాలకు గురైన భూధన్ భూముల వెలికి తీసేంతవరకు భారతీయ జనతా పార్టీ పోరాటాన్ని కొనసాగిస్తది.. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు సన్నే ఉదయ ప్రతాప్, న్యాయవాది నేరెళ్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు నకిరికంటి వీరభద్రం, సీనియర్ నాయకులు వక్కలంక సుబ్రహ్మణ్యం, డోకుపర్తి రవీందర్, రుద్ర ప్రదీప్, మారుతి వీరభద్ర ప్రసాద్, శాసనాల సాయిరాం, పిల్లలమర్రి వెంకట్, బోయినపల్లి చంద్రశేఖర్, కోటేశ్వరరావు, వల్లాల రమేష్, మణికంత, ఆంజనేయులు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా అరెస్టు చేసిన న్యూ డెమోక్రసీ నాయకులను వెంటనే విడుదల చేయాలి.

## న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు.

అక్షర కలం / ఇల్లెందు.



ఖమ్మం పట్టణంలోని వెలుగుమట్లలో నిరుపేద ల ఇండ్లను కూల్చటాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో ఖమ్మం పట్టణం బందుకు పిలుపు నిచ్చిన న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య తదితర నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకు నాగేశ్వరావు అన్నారు. గత నెల 24వ తారీఖు నాడు అకారణంగా ఎటువంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఖమ్మం వెలుగుమట్లలో నివసిస్తున్నటువంటి పేద ప్రజల ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంసం చేసి అక్కడి ప్రజలను నిర్వాసితుల ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కూల్చారనిదీన్ని వ్యతిరేకిస్తూ ఎక్కడైతే ఇండ్లు కూల్చారో అక్కడే ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం పట్టణం బందుకు పిలుపునిచ్చిందన్నారు. ప్రశాంత వాతావరణంలో బందును నిర్వహిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ఆదివారం ఇల్లెందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ వెలుగుమట్ల నిర్వాసితులకు ఇండ్లు నిర్మించాలంటే అరెస్టులు చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. అరెస్టు చేసిన సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు,ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య తదితర నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లెందు పట్టణ కార్యదర్శి ఎం డి.రాసుద్దిన్,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,నాయకులు గూళ్ళ సదయ్య,పల్లి సుధాకర్,తేజావత్ లాలు,రామిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు విద్య , వైద్య , ఉపాధితో పాటు ఆర్థికంగా , రాజకీయంగా ఎదగాలి

## తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం : పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో 4వ వార్షికోత్సవం రిటైర్డ్ ఉద్యోగుల విభాగం అధ్యక్షుడు శ్రీ దుస్సా సత్యనారాయణ అధ్యక్షతన ఐఎంఏ హాల్ నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి పాల్గొని మాట్లాడారు . పద్మశాలి అంత ఐక్యంగా ఉండి విద్య , వైద్య , ఉపాధితో పాటు ఆర్థికంగా , రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు . జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , రిటైర్డ్ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి కొండల్ రావు లు పద్మశాలి సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు . ఈ కార్యక్రమంలో ఐ క్యాంపు , హెల్త్ క్యాంపు , మ్యాజిక్ షో మరియు రిటైర్డ్ ఉద్యోగులు ఒ సింగర్ శ్రీలక్ష్మి చక్కని పాటలు పాడారు . అష్టలక్ష్మి కార్యక్రమం ద్వారా 8 మంది మహిళలకు లక్కీ డ్రా ద్వారా బహుమతి ప్రధానోత్సవం చేశారు . ఇటీవలే రిటైర్డ్ అయినా ఉద్యోగుల్ని సన్మానించడం జరిగినది . నిరుపేద పద్మశాలి కుటుంబంలో చనిపోయిన ఏనుగుల రాంబాయమ్మ కుటుంబానికి 8000 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శీను , యువజన విభాగ అధ్యక్ష కార్యదర్శులు సంపత్ , వీరభద్రం , మహిళా అధ్యక్షురాలు గడ్డం సునీత , వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి , కందుల రమాదేవి , రిటైర్డ్ ఉద్యోగుల కార్యవర్గ సభ్యులు కందుల సత్యనారాయణ , నాగేశ్వరరావు , అప్పారావు , పారుపల్లి సత్యనారాయణ , దేవరశెట్టి సత్యనారాయణ , ముసునూరు రామారావు , వెంకటేశ్వర్లు , శ్రీనివాసరావు , రమేష్ బాబు పాల్గొన్నారు .



## రిటైర్ ఉద్యోగులను నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం...టి పి టి ఎఫ్

**సిద్దిపేట, మార్చి 22:**




సిద్దిపేట జిల్లా నర్మెటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో రిటైర్ ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘం నాయకులు పొన్నమల రాములు,పోలీస్ రాజు లను, కొంతమంది విద్యార్థి సంఘ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని వారిని వెంటనే విడుదల చేయాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ప్రభుత్వం రిటైర్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను మార్చి 2024 నుండి 9వేల కోట్ల పైగా చెల్లించాల్సి ఉండగా వాటిని ఇప్పటివరకు చెల్లించకపోవడం విచారకరం అన్నారు.పెండింగ్ బిల్లులు ,బకాయిలు చెల్లించాలని ఉద్యమం చేస్తే అరెస్టు చేయడం సోచనీయం అని వెంటనే వారిని విడుదల చేసి ,పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని టి పి టి ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయణిస్తున్నాం..

**ప్రమాదకర బ్రిడ్జి స్థానంలో కొత్తది నిర్మించాలి**

**ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయ పడుతున్నాం..**

**శేఖర్ రావుపేట గ్రామ సర్పంచ్ రాజు..**



**సిద్దిపేట, మార్చి 22:**

నారాయణరావుపేట మండలం ఇబ్రహీంపూర్, శేఖర్ రావు పేట గ్రామాల మధ్యలో ఉన్న లో లెవెల్ బ్రిడ్జి రెండుగా చీలిపోయి ప్రమాదకరంగా మారిందని, అధికారులు స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణానికి పనులు ప్రారంభించాలని శేఖర్ రావు పేట గ్రామ సర్పంచ్ రాజు అన్నారు. ఇబ్రహీంపూర్, శేఖర్ రావు పేట గ్రామాల మధ్యలో ప్రమాదకరంగా ఉన్న లో లెవెల్ బ్రిడ్జి ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బ్రిడ్జి పై ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుందని, గత వానాకాలంలో ఇబ్రహీం పూర్ మెట్టు మల్లయ్య చెరువు నుండి వచ్చిన నీటి ప్రవాహానికి బ్రిడ్జి అడుగుభాగం లోని ఇసుక కొట్టుకుపోయి బ్రిడ్జి కుంగిపోయి రెండుగా చీలిపోయిందని, ఈ విషయాన్ని అధి.కారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా సదరు అధికారులు స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణానికి ముందుకు రావాలని ఆయన కోరారు.

## వైభవంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

కంది మండలం చిద్రుప్ప గ్రామంలో ఆదివారం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం గ్రామ సర్పంచ్ కోడూరి శ్రీశైలం, కురుమ సంఘం



ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అలాగే స్వామివారికి అగ్నిగుండాలు, సాయంత్రం సామూహికంగా మహిళలు బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోడూరి శ్రీశైలం మాట్లాడుతూ గ్రామంలో స్వామివారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని తాను సర్పంచిగా గెలిచిన తర్వాత మొట్టమొదటిసారి ఈ ఉత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ప్రెసిడెంట్ రఘు, కురుమ సంఘం అధ్యక్షులు ముత్తంగి నగేష్, మాజీ అధ్యక్షులు భద్రయ్య, కుల పెద్దలు చెన్నగళ్ల సంజీవ, మోకిల లక్ష్మణ్, ముత్తంగి దుర్గయ్య, మేకల వీరేశం, నగేష్, సురేష్, పోషమ్మ, పత్తి ఐలయ్య, దేవేందర్, పెద్ద కురుమ కోడూరి ప్రకాష్, చెన్నగల్ల ముత్యాలు, కురుమ సంఘం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బంధుమిత్రులు, ప్రజలు భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 22:**





ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో 200 కోట్ల రూపాయల అంచనా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 8, 9 వార్డులలో 13 లక్షల రూపాయలతో సిసి రహదారి నిర్మించడం జరిగిందని, శ్రీనివాస గార్డెన్ నుండి అమ్మ గార్డెన్ వరకు 1 కోటి 80 లక్షల రూపాయలతో హైమాస్ లైట్ల ఏర్పాటు కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని, 30 రోజులలో నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 40 కోట్ల రూపాయలు, చెన్నూరు మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో 51 లక్షల రూపాయల నిధులతో సిసి రహదారులు నిర్మించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నగర అభివృద్ధిలో భాగంగా 32 కోట్ల రూపాయల వ్యయంతో క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో రహదారులు, మురుగు కాలువలు, లైటింగ్, త్రాగునీటి పనులు చేపట్టడం జరుగుతుందని, ఇంటర్నల్ పైప్ లైన్ ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరుగుతుందని, మున్సిపల్ పరిధిలోని ఒక్కొక్క వార్డులో దాదాపు 2 కోట్ల రూపాయల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. క్యాతనపల్లి, చెన్నూరు, మందమర్రి మున్సిపాలిటీలలోని అన్ని వార్డులలో అమృత్ పథకం క్రింద త్రాగునీటిని అందించడం జరుగుతుందని, డి ఎం ఎఫ్ టి, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో 24 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి, సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన సిసి రహదారి ప్రారంభించడం జరిగిందని, 60 లక్షల రూపాయల టియుఎఫ్ఐడిసి నిధులతో 40 హైమాస్ లైట్లను పట్టణంలో ఏర్పాటు చేసేందుకు పనులు జరుగుతున్నాయని, అమృత్ పథకం పనులను 6 నెలలలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులకు ఇబ్బందులు లేకుండా స్మశాన వాటికల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద 2 కోట్ల 9 లక్షల రూపాయలతో చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామని, 3 నెలలలో పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. క్యాతనపల్లిలో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామని, ఓపెన్ జిమ్, కుర్మపల్లి శివారులో రైలింగ్, చే లింక్, ఫెన్సింగ్, బోటింగ్ ఇతర అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిచేసే విధంగా అధికారుల సమన్వయంతో పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో 50 లక్షల రూపాయలతో సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం బోర్ వెల్స్, హైమాస్ లైట్లు ఏర్పాటు దిశగా కృషి చేస్తామని తెలిపారు. సిసి రోడ్డు, 2 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు అమృత్ పథకం కింద చర్యలు తీసుకోవడంతో పాటు ఊరు మందమర్రిలో ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు 2 కోట్ల 31 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో సిసి రహదారులు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా ప్రయోజనకరమైన కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి చర్యలలో భాగంగా డి ఎం ఎఫ్ టి, సిఎస్ఆర్ నిధులను వినియోగించి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో పనులు చేపట్టి 20 శాతం పూర్తి చేయబడి మిగతా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. నగర అభివృద్ధిలో భాగంగా సోలార్ హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా మున్సిపాలిటీకి విద్యుత్ బిల్లు తగ్గించడంతోపాటు ప్రజలకు ఉపయోగకరమైన వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా 21 సోలార్ హైమాస్ లైట్లు మంజూరు చేయబడి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అమృత్ పథకం ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్ అందించి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెరువులు, కుంటలు ఇతర నీటి వనరులను అభివృద్ధి చేసి నీటి కొరత లేకుండా అందించే దిశగా కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్, చెరువుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, చెరువులను శుభ్రం చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించి నీటి లభ్యత గా కృషి చేస్తున్నామని తెలిపారు. సిసి రహదారులు, మురుగు కాలువ వ్యవస్థ అభివృద్ధి చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక ఎల్లమ్మ దేవాలయ ఎనిమిదవ వార్షికోత్సవం



**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

సంగారెడ్డి లోని పోతిరెడ్డిపల్లి లో గల ఎల్లమ్మ తల్లి దేవాలయం ఎనిమిదో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం అమ్మవారికి అభిషేకం, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు కోనాపురం ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో ఆలయ 8వ వార్షికోత్సవం వేళ అమ్మవారికి ఘనంగా విశేష పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు.సోమవారం అమ్మవారి కళ్యాణం, మంగళవారం బోనాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వీర గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అంజగౌడ్, నరసింహ గౌడ్, వరుణ్ గౌడ్, రాజా గౌడ్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరామర్శించిన పసుపుల గ్రామ సర్పంచ్....

**మృతి చెందిన వారికి ఆర్థిక సహాయం....**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,22)**



నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పసుపుల గ్రామంలో గ్రామానికి చెందిన రాజమణి అనే మహిళ అనారోగ్యంతో ఆదివారం నాడు మృతి చెందడం జరిగింది. మృతి చెందిన దొబ్బలి రాజమణి కుటుంబ సభ్యులను పసుపుల గ్రామ సర్పంచ్ నర్మదా రవికుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు పరామర్శించారు. అనంతరం వారి ఆధ్వర్యంలో రూ,3000 రూపాయలను ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తో పాటు వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం 150 ఏళ్లు.. గండీడ్ మండలంలో దేశభక్తి జ్వాలలు

**జానంపల్లి నుంచి నంచర్ల గేటు వరకు 15 కి.మీ మహా పాదయాత్ర**

**త్రివర్ణ పతాకాలతో నినాదాల మోత..**

**యువతలో ఉత్సాహపు వెల్లువ**

**గండీడ్, మార్చ్ 22, అక్షర కలం:**

వందేమాతరం గేయం రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గండీడ్ మండలంలో దేశభక్తి ఉప్పొంగింది. జానంపల్లి గ్రామం నుంచి నంచర్ల గేటు వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర ఆదివారం భారీ పాదయాత్ర నిర్వహించి జాతీయ స్ఫూర్తిని చాటారు. విద్యార్థులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జానంపల్లిలో ప్రారంభమైన పాదయాత్ర మార్గమధ్యంలోని పలు గ్రామాల గుండా నినాదాల మధ్య ఘనంగా సాగింది. చేతుల్లో మువ్వన్నెల త్రివర్ణ పతాకాలు ఎగురవేస్తూ “వందేమాతరం”, “భారత్ మాతాకీ జై” అంటూ దేశభక్తి నినాదాలతో మార్మోగించారు. దేశ గౌరవం, ప్రతిష్ట, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించేలా ర్యాలీ నిర్వహించారు. జాతి ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఈ పాదయాత్రలో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఒకే తాటిపై నిలిచి పాల్గొనడం విశేషంగా నిలిచింది. యువతలో దేశభక్తి భావాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. పాదయాత్ర మార్గమధ్యంలో గ్రామస్తులు పాల్గొన్న వారికి తాగునీరు, అల్పాహారం అందిస్తూ అభినందనలు తెలిపారు. కొంతమంది దేశభక్తి గేయాలు ఆలపించగా, మరికొందరు స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని, దేశ ఐక్యతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల ఆశయాలను కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు. నంచర్ల గేటు వద్ద పాదయాత్ర ముగిసిన అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు. గండీడ్ మండలంలో ఈ కార్యక్రమం దేశభక్తి వాతావరణాన్ని నెలకొల్పగా, యువతలో జాతీయ చైతన్యాన్ని మరింతగా రగిలించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955